# వర్కింగ్ జర్నలిస్ట్

## సమాచార స్రవంతి

సంపుటి : 12 | సంచిక : 12 | నవంబరు 2023 | వెల : రూ.5/-



## కూలిన కలం



తిరిగిరాని లోకానికి తరలివెళ్ళిన జర్నలిస్టులు చంద్ర, నర్సింగరావు



జర్నలిస్టులకు ఇంటిస్థలం కేటాయించిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన ఫెడరేషన్ ప్రతినిధులు



జర్నలిస్టులకు మూడు సెంట్ల స్థలాన్ని కేటాయిస్తూ మంత్రివర్గం తీసుకున్న నిర్ణయంపై కృతజ్ఞతలు తెలియజేసేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని క్యాంప్ కార్యాలయంలో కలిసిన జర్నలిస్టులతో ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు



జర్నలిస్టుల ఇంటిస్థలం కేటాయింపు నిబంధనలు సరళతరం చేయాలని సమాచార శాఖ కమిషనర్ టి.విజయకుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఫెడరేషన్ ప్రతినిధివర్గం

విశాఖపట్నంలో నవంబరు 10న ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో ఎయు అలుమినీ హాలులో జరిగిన ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి సదస్సుకు హాజరైన విశాఖ ప్రముఖులతో విసి ప్రసాదరెడ్డి





కాకినాడలో కన్నబాబుకు ఫెడరేషన్ సత్కారం



కర్నూలులో కొమ్మినేనికి ఫెడరేషన్ వినతి





ఏలూరు జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

**సంపుటి: 12 నవంబరు 2023 సంచిక: 12**


## లోపలి పేజీల్లో...


| | |
|---|---|
| జర్నలిస్టులకు మూడుసెంట్ల ఇంటిస్థలం ............. | 4 |
| పేరు ఘనం ... బతుకు అధ్వాన్నం ........... | 5 |
| ఇళ్లస్థలాలకు ఎలా దరఖాస్తు చేసుకోవాలి? ............................... | 7 |
| జర్నలిస్టులకు రక్షణ కరవు ......................... | 8 |
| స్థలాల కేటాయింపుపై ఫెడరేషన్ హర్షం ........................... | 10 |
| ఘనంగా ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవాలు ....................... | 12 |
| సంక్షేమ కార్యక్రమాల అమలుకు కార్యాచరణ .................................. | 16 |
| ఇళ్లస్థలాల జీవో సవరణకు వినతి ............................ | 17 |
| జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీకి వినతి ..................... | 18 |
| మీడియా స్వేచ్ఛను హరిస్తే మూల్యం తప్పదు ....... | 19 |
| తొందరగా జర్నలిస్టుల ఇళ్లస్థలాల అప్పగింతకు చర్యలు ....... | 20 |
| ఇది ఆత్మీయ సమ్మేళనం ............ | 21 |



**సంపాదకులు**

**ఎ.అమరయ్య**

**వర్కింగ్ ఎడిటర్స్**

**ఎన్.కొండయ్య ఎం.ఎ.రవూఫ్**

**సంపాదకవర్గం**

| | |
|---|---|
| జి.ఆంజనేయులు | ఎస్.వెంకట్రావు |
| వి.నవీన్‌రాజ్ | ఎమ్. శ్రీనివాస్ |
| బి.ఎన్.ప్రసాదరావు | వి.గోపి |
| వి.రామారావు | ఆర్.రామాంజనేయులు |
| బి. ఈశ్వరరావు | కె.వేణుగోపాలరావు |
| టి.మద్దులేటి | వి.భక్తవత్సలం |
| ఒ.శాంతి | ఎస్.మురళీశంకర్ |
| కె.ఎస్.శంకరరావు | జి. శీనుబాబు |
| డి.మధుసూదనరావు | |

**డిజైనర్:**

**PUBLISHED, PRINTED AND EDITED BY**
**G. Anjaneyulu on behalf of**
**Andhra Pradesh Working**
**Journalists Federation**
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi
Sapphire, Golconda 'X' Roads, Musheerabad,
Hyderabad-500 020, A.P. Ph:040-27671067

**PRINTED AT**
**Prajashakthi,** M.B. Bhavan, Near RTC Cross
Roads, Hyderabad-500 020.

**EDITOR**
**A.Amaraiah**
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9912199494
RNI No. APMUL/2009/37690


# జర్నలిస్టుల బలవన్మరణాలు!

జర్నలిస్టుల బలవన్మరణాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కలం కార్మికులు అర్ధంతరంగా తమ జీవితాలను అంతం చేసుకుంటున్నారు. సమాజానికి దిశానిర్దేశం చేసే వృత్తిలో కొనసాగుతున్నవారు తమ జీవన గమనం అగమ్యగోచరంగా భావించి కడతేరిపోతున్నారు. సమస్యలను వెలికితీసి వాటికి వైవిధ్యమైన పరిష్కారాలను చూపేందుకు తమ మస్తిష్కాలకు అనునిత్యం పదును పెట్టే చేవగలవారు చావును మార్గంగా ఎంచుకుంటున్నారు. చిన్న, పెద్ద మీడియా సంస్థల తారతమ్యం లేకుండా ఇవి కొనసాగుతున్నాయి. కృష్ణాజిల్లా చల్లపల్లిలో సిటీ కేబుల్ విలేకరి చంద్ర కూతురి ఫీజు కట్టలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్టు చివరిసారిగా రాసిన లేఖలో ప్రస్తావించాడు. హైదరాబాద్‌లో ఈనాడు విలేకరిగా దాదాపు మూడు దశాబ్దాలుగా పనిచేసిన ఎర్రం నర్సింగరావు ఉరివేసుకుని ఉసురు తీసుకున్నాడు. అంతకు ముందు మెదక్ జిల్లా గజ్వేల్‌లో నమస్తే తెలంగాణ విలేకరిగా పనిచేసిన నాగరాజు ఆత్మహత్య చేసుకున్నాడు. రాజమండ్రిలో మరో విలేకరి కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఆత్మహత్యలకు కారణాలు వేరుగా కనిపిస్తున్నప్పటికీ వీరందరూ జర్నలిజం వృత్తిగా స్వీకరించి కొన్నేళ్ళుగా పనిచేసినవారే. తాత్కాలికావేశం కంటే చావును మించి తమ సమస్యలకు మరో పరిష్కారం లేదని భావించడం ఇందుకు కారణం. జర్నలిజం వృత్తిలోని అభద్రత, రక్షణలేని స్థితిలో వృత్తి కొనసాగించడం, జీవనం కొనసాగించేందుకు సహకరించని పరిస్థితులు, పేదరికం వీరు చనిపోవడానికి దారితీసిన కారణాలుగా చెప్పవచ్చు. మిగిలిన వృత్తులన్నింటికంటే భిన్నమైన, విలక్షణమైన వృత్తిగా భావించే జర్నలిజంలో ఇలాంటి స్థితి ఏర్పడేందుకు గల కారణాలను అన్వేషించడం తక్షణ అవసరం. ప్రభుత్వాలు, యాజమాన్యాలు, సమాజాభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ అంశంపై దృష్టి సారించాలి. ఆత్మహత్యలకు పురికొల్పుతున్న పరిస్థితులను తుదముట్టించాలి. జర్నలిస్టుల అభద్రతకు దారితీస్తున్న పరిస్థితిని చక్కదిద్దాలి. స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని రగిలించి ప్రజల్లో చైతన్యం నింపి ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పడేందుకు ముందుపీఠిన నిలిచిన జర్నలిజం మసకబారకుండా, ఆ వృత్తిని నమ్ముకుని సాగుతున్న జీవితాలు అర్ధంతరంగా ఆగిపోకుండా చూసేందుకు కార్యోన్ముఖులమవుదాం.



# జర్నలిస్టులకు మూడుసెంట్ల ఇంటిస్థలం

## రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు మూడు సెంట్ల ఇంటి స్థలం కేటాయిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలోని హామీని నిలబెట్టుకునే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నది. నవంబరు 2వ తేదీ రాజధానిలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాన్ని సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ మంత్రివర్గ నిర్ణయాలు ప్రకటించే సమయంలో తెలియజేశారు. దీనిపై రాష్ట్రంలోని జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. పలుజిల్లాల్లో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కొన్నిచోట్ల ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసింది. నవంబరు 9వ తేదీ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో సిఎం వై.ఎస్. జకన్మోహన్‌రెడ్డిని నవంబరు 8వ తేదీ కలిసి కృతజ్ఞతలు తెలియ జేశారు. జీవోతో పాటు జర్నలిస్టులకు ఇంటిస్థలాల కేటాయింపు వీలయినంత త్వరగా చేయాలని, డిసెంబరు 21 నాటికి ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని లాంఛనంగా స్థలాల పంపిణీ చేయాలని కోరగా వీలయినంత త్వరగా జర్నలిస్టులకు ఇంటిస్థలాలు ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి స్పందించి ఎప్పటికప్పుడు జర్నలిస్టుల ఇంటిస్థలాల వ్యవహారం ఎంతవరకు వచ్చింది తనకు తెలియజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పని త్వరితగతిన పూర్తయ్యేందుకు వీలుగా సజ్జల రామకృష్ణారెడ్డి బాధ్యత తీసుకోవాలని చెప్పారు.

**అర్హులందరికీ ఇంటిస్థలాలివ్వాలి**


రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటిస్థలాలు ఇచ్చేందుకు వీలైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల శాఖలు ఆయా జిల్లాల్లో అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ప్రభుత్వం రూపొందించిన నిబంధనల కారణంగా అనేకమంది అర్హులైన జర్నలిస్టులు ఇంటిస్థలం పొందేందుకు వీలైన పరిస్థితులు లేకుండా పోతున్నాయని, నిబంధనల విషయంలో కొంత సడలింపు అవసరమని ఫెడరేషన్ ప్రభుత్వ ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్ళింది. ఫెడరేషన్ ప్రతినిధివర్గం విజయవాడలో సమాచార శాఖ కమిషనర్ టి.విజయకుమార్‌రెడ్డిని కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేసింది. ప్రభుత్వ ప్రజావ్యవహారాల సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళ్లకా ఆయన సానుకూలంగా స్పందించారు.

# పేరు ఘనం.. బతుకు అధ్వానం..

- ఎం.ఎ.రవూఫ్

మంత్రులయినా వారిని చూడగానే నమస్కారం చేయాల్సిందే. ఎంత పెద్ద అధికారి అయినా అతను/ఆమె అడిగిన వివరాలు చెప్పాల్సిందే. అభివృద్ధి అయినా, సంక్షేమమైనా .. కష్టమైనా, సుఖమైనా...ఇదీ అదని కాదు, ప్రతి ఒక్క విషయం అతని దృష్టికి రావాల్సిందే.. తద్వారా ప్రపంచం మొత్తానికి తెలియాల్సిందే. అతనికి తెలియంది లేదు, తెలుసుకోలేనిది లేదు. అవినీతికి అతనంటే హడల్, అవినీతిపరులకు గుండెల్లో గుబేల్. ఒక్క ముక్కలో చెప్పాలంటే అతని పేరు విలేఖరి. ఆ పేరే అతనికి బిరుదు, పురస్కారం, అవార్డు అన్నీనూ . ఆ పేరే అతని వృత్తి, ఉద్యోగం, జీవనోపాధి..సర్వస్వమూనూ.

ఉద్యోగం గదాని ఐదారు గంటల్లో పెన్ను మూద్దామంటే కుదరదు. 24/7 విధుల్లో ఉండాల్సిందే. ఇంత చేస్తే అతనికి వచ్చేదేంటి? కునిన్ని చిల్లర డబ్బులు మాత్రమే. తక్కువంటే తక్కువ.కనీస కూలి కంటే తక్కువ. గౌరవ మర్యాదలు ఇచ్చాంగా సరి పెట్టుకోమంటాయి యాజమాన్యాలు. కార్డు ఇచ్చాంగా అదే పది వేలని హితబోధ చేస్తాయి. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచిన విలేఖరికి ప్రభుత్వం



## కూతురి ఫీజు కట్టలేక ఉరి

చల్లపల్లి సిటీ కేబుల్ విలేఖరి చంద్ర నిరుపేద కుటుంబంలో జన్మించాడు. ప్రజల సమస్యల్ని వెలుగులోకి తెచ్చే అవకాశంతో పాటు తనకో జీవనోపాధి ఏర్పడుతుందన్న ఆశతో దాదాపు ఇరవై ఏళ్ల క్రితం జర్నలిజంలోకి అడుగు పెట్టాడు. మొదటి ఆశ నెరవేరినా గౌరవప్రదమైన జీవనోపాధి మాత్రం పొందలేక పోయాడు. చాలీచాలని గూడు, అంతంతమాత్రం సంపాదన, పిల్లల చదువుకు అప్పులు, అప్పుల సాధనకు తిప్పలు చంద్రను కుంగదీశాయి. చంద్రకు ఒక కొడుకు, ఒక కూతురు. కొడుకు బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతుండగా కుమార్తె ఇంటర్ మొదటి సంవత్సరంలో ఉంది. అంతంతమాత్రం సంపాదన కావడంతో పిల్లల చదువుకు తీవ్ర మనోవేదనకు గురయ్యే వాడు. చివరకు కొడుక్కి హాస్టల్ ఫీజు కట్టలేని దుస్థితిలో మరో దారి కానరాక ఆత్మహత్యే శరణ్యమని నిర్ణయించుకున్నాడు. తనలాంటి పేద జర్నలిస్టుల దీని స్థితి ప్రభుత్వ దృష్టికి వచ్చేలా నవంబరు 11న తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని తనువు చాలించాడు.

## ఉరితో ఉసురు తీసుకున్న నర్సింగ్




హైదరాబాద్ కు చెందిన ఈనాడు దినపత్రిక విలేఖరి నర్సింగరావుది మరో విషాదాంతం. 30 ఏళ్లుగా ఈనాడులో పని చేస్తున్న నర్సింగరావు తెలంగాణ జర్నలిస్టు సంఘం నేతగా సుపరిచితులు. తన పరిధిలోని సమస్యలను పత్రిక ద్వారా వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేసేవారు. అనేక జర్నలిస్టు సంఘాల ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. కొన్నేళ్ల క్రితం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆరోగ్య సమస్యలకు తోడు ఆర్థిక సమస్యలు చుట్టుముట్టడంతో నవంబరు 20న ఉరి వేసుకుని బలవన్మరణం పాలయ్యారు. నర్సింగరావు మరణంతో ముషీరాబాద్ ప్రాంతం ఒక మంచి జర్నలిస్టును కోల్పోయినట్లైంది. నర్సింగరావు కుటుంబాన్ని ఆదుకోవాలని జర్నలిస్టు నేతలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

అందించే చేయూత అంతంతమాత్రమే. అక్రెడిటేషన్ ఇవ్వడానికి ఏళ్ల తరబడి తిప్పించుకోవడం, ఏదేని సాయం అడిగితే సాకులు చెప్పి తప్పించుకోవడం పరిపాటిగా మారింది. కష్టపడి అక్రెడిటేషన్ సాధించినా బస్ పానుకు మినహా మరెందుకూ పనికిరాదు.

విలేఖర్లలో.. ముఖ్యంగా గ్రామీణ విలేఖర్లలో తొంభై శాతం దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. ఊరు మొత్తానికి తలలో నాలుకలా వ్యవహరించే విలేఖరులు దుర్భర దారిద్ర్యం అనుభవిస్తున్నారు. అందరి సమస్యలు వెలుగులోకి తెచ్చే వీరు తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక అల్లాడుతున్నారు. భార్యాబిడ్డలను ఖాళీ కడుపుతో ఉంచలేక అప్పులు చేస్తూ రుణ ఊబిలో కూరుకు పోతున్నారు. ఎప్పటికీ బయట పడలేని అఘాతంలోకి జారి పోతున్నారు. గుండె ధైర్యం నేర్పిన వృత్తి వారిని చివరిదాకా పరాజితుడిగా నడుపుతూనే ఉంటుంది. పరాజితులుగా పయనం చేతకాని కొందరికి మాత్రం మృత్యువొక్కటే పరిష్కారం అవుతోంది. దశాబ్దాల తరబడి తాము చేసిన సేవలకు కనీస గుర్తింపు లేకుండానే వారి బతుకు మధ్యంతరంగా ముగిసిపోతుంది. వారి చావు వారు పని చేసే పత్రిక, టీవీలకు సైతం వార్తగా కూడా పనికిరాదు. ప్రభుత్వ సానుభూతికీ కొరగాదు. చివరకు వారి కుటుంబం రోడ్డున పడుతుంది. ఇది ఒకరూ ఇద్దరి కథ కాదు. ఎందరో జర్నలిస్టుల కన్నీటి గాథ. ఏళ్ల తరబడి ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపు లేదా?

అన్ని వర్గాలకు చేయూతనందిస్తున్నామని డబ్బా కొట్టుకునే ప్రభుత్వాలకు జర్నలిస్టుల గోడు వినబడదా? వృత్తిని చేపట్టినప్పటి నుంచీ వారిది కష్టాల ప్రయాణమే. ఎడతెగని





ఆర్థిక సమస్యలకు జర్నలిస్టులు బలి అవుతున్న ఉదంతాలు షరా మామూలుగా మారాయి. ఎవరి దృష్టికీ రాని జర్నలిస్టు సోదరుల కన్నీటి గాథలు రోజూ ఏదో ఒకచోట వెలుగు చూస్తూనే ఉన్నాయి. తాజాగా కృష్ణా జిల్లా చల్లపల్లిలో సిటీ కేబుల్ విలేఖరి చంద్ర ఆత్మహత్య, హైదరాబాద్లో ఈనాడు దినపత్రిక విలేఖరి నర్సింగరావు బలవన్మరణం ఇందుకు సజీవ తార్కాణాలు. నవంబర్ నెలలో కేవలం కొద్ది రోజుల వ్యవధిలోనే వీరు తమ జీవితాలను అంతం చేసుకోవడం, ఇద్దరి ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులే కారణం కావడం సమస్య తీవ్రతను ఎత్తి చూపుతోంది.

తమ వృత్తే గుర్తింపుగా జీవితాంతం సేవలను అందించిన సిటీ కేబుల్ చంద్ర ( కళ్లేపల్లి చంద్ర), ఈనాడు నర్సింగరావు,(ఎర్రం నర్సింగరావు) ఆర్థిక ఇబ్బందులతో తమ జీవితాలను అర్ధాంతరంగా అంతం చేసుకోవడం పాత్రికేయ మిత్రుల్లో విషాదం నింపింది. ఎంతో అనుభవం గడించిన సీనియర్ మోస్ట్ రిపోర్టర్ల పరిస్థితే ఇలా ఉంటే కొత్తగా ఈ వృత్తిలో ప్రవేశించేవారి భవిష్యత్తు ఏమిటన్నదానిపై ఆందోళన వ్యక్తమవుతోంది. స్థిరత్వం లేని ఆదాయం, గ్యారంటీ లేని కొలువు, చేయూతనివ్వని ప్రభుత్వాలు వారిని కలవరపెడుతున్నాయి. చంద్ర, నర్సింగరావు ఉదంతాల తర్వాతైనా ప్రభుత్వాల్లో చలనం కలిగి పాత్రికేయుల జీవిత భద్రతకు ఒక ప్రణాళిక రూపు దిద్దుకోవాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు. ఈ వృత్తిలో ప్రవేశించేవారి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నారు. ముఖ్యంగా ఈ వృత్తిలోకి వచ్చేవారికి తగిన శిక్షణ కల్పించడం, వారికి ఆదాయ స్థిరత్వానికి యాజమాన్యాలకు ఆదేశాలు ఇవ్వడం, ప్రభుత్వాలు అందించే అన్ని సంక్షేమ పథకాల్లో లబ్ధి చేకూర్చడం... ముఖ్యంగా వృద్ధ పాత్రికేయులకు తగు పెన్షన్ సదుపాయాన్ని కల్పించడం ఎంతైనా అవసరం. పాత్రికేయులు మరణిస్తే వారి కుటుంబం రోడ్డున పడకుండా చేయూతనిచ్చే భరోసా ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. అయితే దురదృష్టవశాత్తూ ఈ దిశగా ప్రభుత్వాల్లో చలనం వచ్చిన లక్షణాలేవీ ప్రస్తుతానికైతే కనిపించడంలేదు. ప్రజాప్రతినిధులు, జర్నలిస్టు నాయకులు దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు ఎలా దరఖాస్తు చేసుకోవాలి?

రాష్ట్ర ప్రభుత్వం అక్రిడేటెడ్ జర్నలిస్టులకు మూడు సెంట్ల ఇంటిస్థలం కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సమాచార శాఖ దరఖాస్తులు చేసుకునేందుకు వీలుగా వెబ్‌సైట్ అందుబాటులో ఉంచారు. 2023లో అక్రిడిటేషన్లు జారీ పొందిన జర్నలిస్టులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. గతంలో అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసిన సమాచార శాఖ వెబ్‌సైట్‌లోకి వెళ్లి అదే లాగిన్ ఐడి, పాస్‌వర్డ్‌లతో వెబ్‌సైట్‌లోకి వెళ్లవచ్చు. అక్రిడిటేషన్ అప్లికేషన్‌లోని స్టేటస్ ఆప్షన్ దగ్గర క్లిక్ చేస్తే ఇంటిస్థలం అప్లికేషన్ దరఖాస్తు వస్తుంది. అందులో మీ వ్యక్తిగత వివరాలను అంటే తండ్రి పేరు, భార్యపేరు, భార్య ఆధార్ నంబరు తదితర అంశాలు పూర్తిచేస్తే మీ వృత్తి వివరాలు అంతకుముందు మీరు అక్రిడిటేషన్ సమయంలో పూర్తి చేసిన వివరాలు కనిపిస్తాయి. ప్రస్తుతం మీ ఆధార్ కార్డ్‌లో ఉన్న మీపేరు , మీ తండ్రి పేరు, పుట్టిన తేదీ, విద్యార్హతలు, ప్రస్తుతం ఏ చిరునామాలో ఉన్నారు, శాశ్వత చిరునామా తెలుపుతూ, మీరు ఎన్ని సంవత్సరాలుగా జర్నలిజంలో కొనసాగుతున్నారు. అనే వివరాలు ఇవ్వాలి. మీరు లేదా మీ భార్య ఇదివరకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన గృహపథకాలు పొందితే అవును అని పొందకపోతే లేదు అని టిక్ చేసి సెల్ఫ్ డిక్లరేషన్ పై టిక్ చేసిన అనంతరం ఇంటిస్థలం ఎంచుకునేందుకు జిల్లాల వారీగా సమాచారం వస్తుంది. వాటిలో మీకు కావలసిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకోవాలి. ఈ మొత్తం ప్రక్రియ పూర్తి చేసి మార్పులు చేర్పులు అవసరమనుకుంటే ముందుగా ప్రివ్యూలో చూసుకోవచ్చు. అనంతరం మీ దరఖాస్తు సమర్పించేందుకు సబ్‌మిట్‌పై క్లిక్ చేయాలి. అది పూర్తయ్యాక మీ దరఖాస్తు కనిపిస్తుంది. దాన్ని పిడిఎఫ్‌లో తీసుకుని సమాచార నిమిత్తం మీ వద్ద భద్రంగా ఉంచుకోవచ్చు. ఈ మొత్తం ప్రక్రియ రెండు, మూడు నిమిషాల్లో పూర్తవుతుంది. దరఖాస్తు సమర్పించడానికి ముందు పూర్తిచేసే సమయంలో ఏదైనా పొరపాటు చేశామని భావిస్తే మరోమారు సరిచూసుకుని మార్పులు చేసుకోవచ్చు.

## ప్రభుత్వం విడుదల చేసిన జర్నలిస్ట్ ఇంటి స్థలాలకు సంబంధించిన జి ఓ

కమీషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ కింది షరతులకు లోబడి ప్రతిపాదనను సిఫార్సు చేసారు:

1. ఇంటిస్థలాల కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే జర్నలిస్టులు రిజిస్ట్రేషన్ కోసం వెబ్‌సైట్ అప్లికేషన్‌ను తెరిచిన తేదీ నుండి 45 రోజులలోపు కమిషనర్, సమాచార శాఖకు దరఖాస్తు చేయాలి.

2. కమీషనర్, సమాచార శాఖ ధృవీకరించి అటువంటి అర్హతగల గుర్తింపు పొందిన జర్నలిస్టుల జాబితాను సంబంధిత జిల్లా కలెక్టర్‌లకు అందజేయాలి.

3. అటువంటి అభ్యర్థనలను స్వీకరించిన తర్వాత, జిల్లా స్థాయి కమిటీలు అటువంటి జర్నలిస్టులకు కేటాయింపు కోసం ఇంటి స్థలాలకు సరిపోయే భూమిని గుర్తిస్తాయి.

4. ప్రస్తుతం గుర్తింపు పొందిన మీడియాలో కనీసం 5 సంవత్సరాల అనుభవం ఉన్న జర్నలిస్టులు మాత్రమే ఇంటి స్థలాలకు అర్హులు.

5. జర్నలిస్ట్/జర్నలిస్ట్ జీవిత భాగస్వామికి ఏదైనా ప్రభుత్వ పథకం కింద ఇంతకు ముందు ఇంటి స్థలం కేటాయించబడి ఉంటే, వారు ఈ పథకం కింద ఇంటి స్థలం కేటాయింపునకు అనర్హులు.

6. జర్నలిస్టులు ఇప్పటికే తమ పేరు మీద లేదా వారి జీవిత భాగస్వామి పేరు మీద, వారు పనిచేస్తున్న/నివసిస్తున్న స్థలంలో ఇంటి స్థలం/ఫ్లాట్/ఇల్లు మొదలైనవాటిని కలిగి ఉన్నట్లయితే, ఇంటి స్థలం మంజూరు కోసం పరిగణించబడదు.

7. ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ కార్పొరేషన్‌లలో అక్రిడిటేషన్ కార్డ్‌లను కలిగి ఉన్న ఏ సాధారణ ఉద్యోగి అయినా "జర్నలిస్ట్‌ల హౌసింగ్ స్కీమ్" కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు కాదు.

8. జర్నలిస్ట్ పనిచేస్తున్న/నివసిస్తున్న జిల్లాలోనే ఇంటి స్థలాలను కేటాయించవచ్చు. జర్నలిస్ట్ పనిచేస్తున్న/నివసిస్తున్న మండలంలో కేటాయింపులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

9. ప్రతి జర్నలిస్టుకు గరిష్టంగా కేటాయించనున్న భూమి 0.03 సెంట్లు మాత్రమే.

10. భూమి ధర 60:40 నిష్పత్తిలో పంచుకోవాలి (ప్రభుత్వం: జర్నలిస్టులు).

11. కేటాయించిన ఇంటి స్థలంలో స్థలాన్ని అప్పగించిన తేదీ నుండి పది (10) సంవత్సరాల వ్యవధిలో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలి. స్థలాన్ని అప్పగించిన తేదీ నుండి పది (10) సంవత్సరాలలోపు నిర్మాణాన్ని పూర్తి చేయకపోతే కేటాయింపు రద్దు చేయబడుతుంది.

12. ఇంటి స్థలం కేటాయించి, ఇళ్లు నిర్మించుకున్న జర్నలిస్టులు, ఆ స్థలం భౌతికంగా స్వాధీనం చేసుకున్న పదేళ్ల తర్వాత, ప్రభుత్వానికి తదుపరి సూచన లేకుండానే ఇంటిని అమ్ముకునేందుకు అనుమతి ఉంది.

13. కమీషనర్, సిసిఎల్ఏ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమీషనర్ ద్వారా అందించబడిన వెబ్‌సైట్‌లో, లబ్ధిదారుల డేటా భవిష్యత్తులో ప్రయోజనం కోసం ఆధార్‌తో లింక్ చేస్తూ ఆన్‌లైన్‌లో ఉంచబడవచ్చు.

కమిషనర్, ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసిఎల్ఏ చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ జిల్లా కలెక్టర్లు ఈ విషయంలో తదనుగుణంగా తదుపరి చర్యలను తీసుకుంటారు.

# జర్నలిస్టులకు రక్షణ కరవు

ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర వహిస్తుంటారు. నిర్భయంగా, నిష్పక్షపాతంగా వారు ఎక్కడ ఏమి జరుగుతుందో తెలియ చెప్పనిదే నిరంకుశ రాజ్యంగా మారే ప్రమాదం ఉంది. అయితే అనేక వత్తిడుల మధ్య నేడు జర్నలిస్టులు తమ విధులను నిర్వహించాల్సి వస్తున్నది. వారికి రక్షణ కల్పించవలసిన వ్యవస్థలే వారి పట్ల కరకుగా వ్యవహరిస్తున్నాయి. మీడియా సిబ్బందిపై జరిగిన దాడులలో 42 శాతం దాడులను చట్టాన్ని అమలు చేసే సంస్థలే చేశాయని తాజాగా ఐక్యరాజ్య సమితికి చెందిన యునెస్కో విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. ఈ దాడుల బాధితులలో 28 శాతం మంది జర్నలిస్టులు మహిళలు కావడం గమనార్హం. చివరకు హత్యలకు గురవుతున్న జర్నలిస్టుల కేసుల విషయంలో కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

గత మూడు దశాబ్దాలుగా జర్నలిజం ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన వృత్తులలో ఒకటిగా మారుతుందని ఇంటర్నేషనల్ ప్రెస్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. తమ పనిని నిర్వహించే క్రమంలో 1600 మంది జర్నలిస్టులు మరణించారని యునెస్కో నివేదిక తెలుపుతున్నది. యునెస్కో అంచనాల ప్రకారం కేవలం పదికి ఒక కేసులో మాత్రమే ఈ నేరాలకు బాధ్యులు చట్టం ముందు విచారణను ఎదుర్కొంటున్నారు. అంతర్జాతీయ చట్టం, ఇతర ఒప్పందాల ప్రకారం జర్నలిస్టులకు వ్యతిరేకంగా జరిగే నేరాలను పూర్తిగా విచారించి బాధ్యులను గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకోవడంలో దేశాలు భయంకరమైన వైఫల్యాన్ని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అంతర్జాతీయ చట్టం ప్రకారం జర్నలిస్టులపై జరిగిన దాడులపై తక్షణమే, పూర్తిగా, స్వతంత్రంగా దర్యాప్తు చేయడం, బాధ్యులను విచారించడం ప్రభుత్వాల బాధ్యత.

పలు అంతర్జాతీయ, ప్రాంతీయ మానవ హక్కుల సాధనాలు, అలాగే అనేక ఐక్యరాజ్య సమితి ప్రోటోకాల్స్, తీర్మానాలు జాతీయ ప్రభుత్వాలపై గల ఇటువంటి బాధ్యతలను స్పష్టం చేస్తున్నాయి. మానవ హక్కుల ఉల్లంఘనలకు ప్రభుత్వాలు సమర్థవంతమైన పరిష్కారాన్ని అందించాలని కోరుతున్నాయి. గత నవంబర్ 2022లో ఐక్యరాజ్య సమితి సభ్య దేశాల ప్రతినిధులు వియన్నాలో సమావేశమై జర్నలిస్టుల భద్రతను కాపాడేందుకు తమ కట్టుబాట్లను బహిరంగంగా పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులపై జరుగుతున్న నేరాలకు శిక్షలు లేకుండా ఉండే పరిస్థితులను పరిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. జర్నలిస్టుల భద్రత, శిక్షార్హత సమస్యపై ఐక్యరాజ్య సమితి కార్యాచరణ ప్రణాళిక 10 సంవత్సరాల వార్షికోత్సవాన్ని పురస్క రించుకుని ఈ సమావేశం జరిగింది. అయినా పరిస్థితులలో పెద్దగా మార్పు కనిపించడం లేదు.

ప్రస్తుతం గాజా, ఉక్రెయిన్, హైతీ, ఇథియోపియా, సహేల్, యెమెన్‌లతో సహా ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో ఘర్షణలు, సాయుధ తిరుగుబాట్లు చెలరేగుతున్నందున జర్నలిస్టుల విధి నిర్వహణ పెను సవాళ్ళతో కూడుకొంటున్నది.

వారిపై జరిగే నేరాలను పరిశోధించే ప్రభుత్వ బాధ్యత ఇటువంటి ప్రాంతాలలో అదృశ్యం అవుతున్నది. సాయుధ సంఘర్షణ పరిస్థితులలో జర్నలిస్టులు, మీడియా ఉద్యోగుల భద్రతను కాపాడేందుకు అంతర్జాతీయ చట్టం, అంతర్జాతీయ మానవతా చట్టం ప్రకారం చట్టబద్ధంగా ప్రభుత్వాలు వ్యవహరించాల్సి ఉంది. సాయుధ సంఘర్షణ సమయంలో జర్నలిస్టుపై ఉద్దేశపూర్వకంగా దాడి చేయడం యుద్ధ నేరంగా పరిగణించి దర్యాప్తు జరపాల్సి వున్నప్పటికీ ఆ విధంగా జరగడం లేదు. తాజాగా కమిటీ టు జర్నలిస్ట్స్ (సిపిజె) విడుదల చేసిన నివేదిక ప్రకారం గత దశాబ్ద కాలంలో 263 జర్నలిస్టులకు సంబంధించిన హత్యలలో 80 శాతం కేసులలో న్యాయం జరగనే లేదు. అంటే వారి హత్యలకు బాధ్యులైన వారిని చట్టం ముందు దోషులుగా తేల్చే ప్రయత్నం జరగలేదు. 'జర్నలిస్టు హత్యలకు సంబంధించి ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్యం, నిరంకుశ వ్యవస్థలు గల దేశాలలో దాదాపు 80 శాతం కేసులలో శిక్షలు విధించకపోవడంలో సందేశం స్పష్టంగా ఉంది. జర్నలిస్టులు రాజకీయ క్రీడలకు బలవుతున్నారు' అని సిపిజె అధ్యక్షుడు జోడీ గిన్స్‌బర్గ్ ఆవేదన వ్యక్తం చేశారు.

హత్య అనేది సెన్సార్ షిప్‌కు అంతిమ రూపం. వేగవంతమైన, పారదర్శకమైన, స్వతంత్ర స్థానిక దర్యాప్తులు కీలకమైనవి. రాజకీయ సంకల్పం ఉంటే గాని తమ

వృత్తిపరమైన విధులు నిర్వహిస్తున్న సమయంలో హత్యకు గురవుతున్న జర్నలిస్టుల కేసులలో విస్తృతమైన శిక్షార్హతను నిరోధిస్తున్న న్యాయ మార్గాన్ని మార్చగలదు' అని తెలిపారు. చివరకు ఎన్నికల సమయంలో నిర్భయంగా వార్తా కథనాలు ప్రచురించకుండా నిరోధించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రపంచ దేశాల్లో ఎన్నికల సమయంలో పాత్రికేయులపై జరుగుతున్న దాడులకు సంబంధించి యునెస్కో రూపొందించిన నివేదిక ప్రకారం 2019 నుండి 2022 జూన్ వరకూ 70 దేశాల్లో 89 దాడులు జరిగాయి. ఎన్నికల సందర్భంగా అనేక మంది పాత్రికేయులను నిర్బంధించడం జరుగుతుంది.

అయితే కొందరిని తాత్కాలికంగా అరెస్ట్ చేయడం, మరి కొందరిపై మోపిన ఆరోపణల్ని ఆ తర్వాత వెనక్కి తీసుకోవడం జరుగుతున్నది. నిరసన ప్రదర్శనలకు సంబంధించిన వార్తలను అందించే సమయంలో చాలా మంది పాత్రికేయులు అరెస్ట్‌లకు గురవుతున్నారు. నవంబర్ 2న 'జర్నలిస్టులకు వ్యతిరేకంగా జరిగిన నేరాలకు శిక్షార్హత లేని అంతర్జాతీయ దినోత్సవం' సందర్భంగా సిపిజె విడుదల చేసిన 'శిక్షలు లేని సూచిక' ఇటువంటి ధోరణులు ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్నట్లు వెల్లడి చేస్తుంది. సోమాలియా, ఇరాక్, మెక్సికో, ఫిలిప్పీన్స్, పాకిస్తాన్, భారత దేశంలలో ఈ సూచిక ప్రారంభించిన 2008 నుండి ప్రతి ఏడాది ఇటువంటి సంఘటనలు జరుగుతూ ఉండటం గమనార్హం. సిరియా, దక్షిణ సూడాన్, అఫ్ఘానిస్తాన్, బ్రెజిల్ లలో కూడా నిరంతర ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయి.

నిర్భయంగా వార్తాకథనాలు రాసిన పాత్రికేయుల పట్ల ప్రతీకారంతో వ్యవహరిస్తూ హత్యలకు గురైన వారి కేసుల విషయంలో న్యాయబద్ధంగా వ్యవహరించడం లేదని ఈ సూచిక స్పష్టం చేస్తుంది. సిపిజె దృష్టికి వచ్చిన పాత్రికేయుల హత్యలకు సంబంధించిన ఘటనలలో 1992 నుండి నేరస్థులను దోషులుగా నిర్ధారించబడటం కేవలం 47 మంది జర్నలిస్టుల విషయం లోనే జరిగిన్నట్లు కనుగొన్నారు. అంటే వారి దృష్టికి వచ్చిన కేసులలో 5 శాతం కన్నా తక్కువ కేసులలోనే నేరవిచారణ క్రమబద్ధంగా జరుగుతున్నట్లు తేలుతుంది. ఆయా దేశాల అంతర్గత రాజకీయాలు, అంతర్జాతీయ ఒత్తిడిలో మార్పులు జవాబుదారీతనాన్ని పెంపొందించడంలో సహాయపడతాయని సిపిజె భావిస్తున్నది. 1988లో హత్యకు గురైన పెరువియన్ జర్నలిస్ట్ హ్యూగో బుస్టియోస్ సావేద్రా విషయంలో ఇదే జరిగింది. పెరూ మాజీ ఆర్మీ ఇంటెలిజెన్స్ చీఫ్‌కు అతని హత్యకు పాల్పడినందుకు శిక్ష పడేందుకు దాదాపు 35 ఏళ్లు పట్టింది.

జెనీవాకు చెందిన ది ప్రెస్ ఎంబ్లమ్ క్యాంపెయిన్ (పిఇసి) ఇజ్రాయెల్ –హమాస్ మధ్య జరుగుతున్న ఘర్షణలో చాలా మంది జర్నలిస్టులు మృతి చెందడం పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. వీటిని యుద్ధ నేరాలుగా పరిగణించి స్వతంత్ర దర్యాప్తులు జరిపేందుకు ఐక్యరాజ్యసమితి విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సంస్థ పిలుపిచ్చింది. 2023 ప్రారంభం నుండి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 74 మంది జర్నలిస్టులు దాడులు, బాంబు దాడులు లేదా లక్ష్యంగా చేసుకున్న హత్యలలో మరణించారని తెలిపింది. ఈ సంవత్సరం అక్టోబరులో 36 మంది జర్నలిస్టులు మరణించారు. వారిలో 33 మంది ఇజ్రాయెల్, –హమాస్ (గాజాలో 28 పాలస్తీనియన్లు, 4 ఇజ్రాయెలీలు, 1 లెబనాన్‌లో) ఘర్షణలో మరణించిన వారి. 'ఇవి స్పష్టంగా యుద్ధ నేరాలు. జన సాంద్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో దాడులు జరుగుతున్నందున మీడియాపై అసాధారణ మైన దాడిగా పరిగణించాల్సిందే' అని పిఇసి అధ్యక్షుడు బ్లేజ్ లెంపెన్ స్పష్టం చేశారు.


అన్నదాత సుఖీభవ
శ్రీ స్వామి జ్ఞాన ప్రసన్న గారి ఆశీస్సులతో...
నిస్సహాయుడిని ఆదుకో నిరాకారుడిని చేరుకో
APWJF
ది. 5-11-2023 న
ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్
16వ వార్షికోత్సవం సందర్భంగా
తెనాలి రైల్వేస్టేషన్ వద్ద మ॥ 12 గం॥లకు
అన్నదాన కార్యక్రమం జరుగును.
Reg : 156/2018
శ్రీ శివ లింగేశ్వర స్వామి
భక్త బృంద సేవా సమితి – తెనాలి Cell : 9959595927
అధ్యక్షులు :
కుర్రా శ్రీను

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపుపై ఫెడరేషన్ హర్షం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల క్యాబినెట్ నిర్ణయం పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజేఎఫ్) హర్షం వ్యక్తం చేస్తుందని కాకినాడ జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ కలెక్టరేట్ కార్యాలయం వద్ద కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ ఆధ్వర్యంలో స్వీట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ రాజ్ లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎన్నికల హామీలో భాగంగా జర్నలిస్టులకు మూడు సెంట్లు ఇళ్ల స్థలం నన్నేం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా వివిధ దఫాలుగా జర్నలిస్టుల కోసం అనేక ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడం జరిగిందని, దీపావళి పండుగలోపు కార్యరూపం దాల్చి సంక్రాంతి పండుగల జర్నలిస్ట్ లైలా సరళ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. బీసీ సంక్షేమ, జిల్లా పౌరసంబంధాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎమ్మెల్యేలు కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు బిందాన సురేష్, వీధి గోపీనాథ్, వాసంశెట్టి శ్రీనివాస్, పురె త్రినాథ్, హస్సేన్, గోవింద్, దొరబాబు, విజయ్, ప్రసాద్, సుబ్బారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలులో**

రాష్టంలో జర్నలిస్టుల కలలు సాకారం అవుతున్నాయని,ఏళ్ల నాటి కోరిక నెరవేర్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని కర్నూలు నగర మేయర్ బి వై రామయ్య అన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ 16 వార్షికోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలోని సమాచార కార్యాలయంలో కేక్ కట్టింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ 16 వ వార్షికోత్సవం కేక్ కట్టింగ్ నిర్వహించి జర్నలిస్టులకు ఇంటిస్థలాన్ని ఇవ్వాలని కేబినెట్‌లో తీర్మానించడంపై సంతోషం వ్యక్తం చేస్తూ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నగర మేయర్ రామయ్య,ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మట్టిలేటి, జిల్లా కార్యదర్శి బి గోరంట్లప్ప, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి హుస్సేన్, జిల్లా అధ్యక్షులు సుబ్రమణ్యం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సంక్షేమం కోసం అండగా నిలిచిందన్నారు. ఇలాంటి వార్షికోత్సవాలు మరిన్ని జరుపుకోవాలని హర్షం వ్యక్తం చేశారు. అలాగే జర్నలిస్టుల చిరకాల కోరికను తీర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే ఉందన్నారు. జర్నలిస్టులను వారి సేవలను గుర్తించి సొంతింటి కలను సాకారం చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు 3 సెంట్ల స్థలాన్ని కేటాయిస్తూ కేబినెట్‌లో నిర్ణయించడం గొప్ప శుభపరిణామం అన్నారు. అలాగే జర్నలిస్టులకు 3 సెంట్ల స్థలంలో ఇంటిని కూడా నిర్మాణం చేసేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటారని సంక్రాంతి కానుకగా జర్నలిస్టులకు అందిస్తారని మేయర్ బి వై రామయ్య తెలిపారు. త్వరలోనే ఇంటి స్థలాల ప్రక్రియ మొదలు పెట్టి ఇంటి స్థలాన్ని అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బసప్ప, నగర అధ్యక్ష కార్యదర్శులు శివకుమార్, నాగేంద్ర, సీనియర్ జర్నలిస్టులు ప్రజాశక్తి ఎడిషన్ ఇంచార్జ్ పానుగంటి చంద్రయ్య, ఎన్ టివి చంద్రశేఖర్, సాక్షి టివి లోకేష్, ఫోటోగ్రాఫర్ జిల్లా నాయకులు వడ్డే శ్రీనివాసులు, జిల్లా నాయకులు డి చంద్ర మోహన్, యూసఫ్ ఖాన్, ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర ఉపాధ్యక్షులు విద్యాసాగర్, రమేష్, సహాయ కార్యదర్శులు సునీల్ కుమార్, శ్రీరాములు, జిల్లా నాయకులు సాక్షి శివ, జమ్మన్న, కుమార్, అనిల్, ఫోటోగ్రాఫర్స్ నాయకులు కుమార్, సుధాకర్, ఆంజనేయులు, రాము, శేఖర్, మధు, పక్కిరప్ప తదితరులు పాల్గొన్నారు.

**తెనాలిలో**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలపడంపట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తెనాలి డివిజన్ హర్షం వ్యక్తం చేసింది. రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్ స్థానిక ఫెడరేషన్ కార్యాలయంలో థాంక్యూ సీఎం అనే కార్యక్రమాన్ని నిర్వహించింది. జర్నలిస్టులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఇళ్ల స్థలాల మంజూరు విషయంపై ప్రభుత్వం ఆమోదం తెలపడం ఎంతో సంతోషకరమని కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అధ్యక్షులు అంబటి శ్యామ్ సాగర్, డివిజన్ కార్యదర్శి డి దొండపాటి కోటేశ్వరరావు, నియోజకవర్గ కార్యదర్శి పి పున్నయ్య,

వేమూరు నియోజకవర్గం అధ్యక్షులు మేకల సుబ్బారావు, ఎస్ ఎస్ జహీర్ బచ్చు సురేష్ బాబు జర్నలిస్టుల స్థలాలు మంజూరు చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డికి, స్థానిక శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో డి నాగరాజు, కరేటి సాంబశివరావు, వి వి ఆర్ నాయుడు, సిహెచ్ చంద్రశేఖర్, ఎ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




**జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయిస్తూ మంత్రివర్గం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్న కాకినాడ జిల్లా ఫెడరేషన్ నాయకులు**



**జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయిస్తూ మంత్రివర్గం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్న బనగానపల్లె ఫెడరేషన్ నాయకులు**



**జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయిస్తూ మంత్రివర్గం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్న నంద్యాల జిల్లా ఫెడరేషన్ నాయకులు**

# ఘనంగా ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజేఎఫ్) ఆవిర్భావ దినోత్సవం- విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో వేడుకగా జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వెంకట్రావు కేక్ కట్ చేసి వేడుకను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ- 16 యేళ్ళుగా ఫెడరేషన్ జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతూనే వుందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు మూడు సెంట్ల స్థలం ఇవ్వడానికి కేబినెట్ ఆమోదం తెలపడం జర్నలిస్టులందరికీ తియ్యని కబురేనన్నారు. అందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇళ్ళస్థలాల పంపిణీ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి సంక్రాంతికల్లా జర్నలిస్టులకు అందజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘం కోసం పనిచేస్తున్న జర్నలిస్ట మిత్రులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఫెడరేషన్ నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కలిమిశ్రీ, ఎం.బి.నాథన్ మాట్లాడుతూ -ఎంతో కాలంగా మనం ఇళ్ళ స్థలాల కోసం ఎదురుచూస్తున్నామని, జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేయబోతున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇళ్ళ స్థలాల కోసం నిరంతరం ఫెడరేషన్ తరపున అవిశ్రాంత కృషి చేసిన రాష్ట్ర నాయకులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులుగార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అందరికీ స్వీట్లు పాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఏపీబీజేఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఫెడరేషన్ విజయవాడ పశ్చిమ కార్యదర్శి ఫణి, జె.వి.శ్రీనివాసరావు, బాషా తదితరులు పాల్గొన్నారు.

**విశాఖపట్నంలో**

ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు. విశాఖపట్నం నవంబర్5. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ 16వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఆదివారం మధ్యాహ్నం వన్ టౌన్ లోని శ్రీ వివేకానంద అనాధాశ్రమంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను ఉద్దేశించి జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గత 16 ఏళ్లగా జర్నలిస్టుల సంక్షేమానికి ఫెడరేషన్ అహర్నిశలు శ్రమిస్తూవచ్చిందని చెప్పారు. అన్ని ప్రాంతాల్లోనూ జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు,భీమా,వైద్య ఆరోగ్యం ఇతర సంక్షేమ పథకాల అమలుకు పెద్ద ఎత్తున కృషి చేసిందని చెప్పారు. ముమ్మందు ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ ప్రతి జర్నలిస్టుకు చేయూతనిస్తూ వారి కష్టకాలంలో భాగస్వామ్యం కానుందని తెలియజేశారు. ఫెడరేషన్ నిరంతరం పడ్డ శ్రమ ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ముఖ్యమంత్రి వై. ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మూడు సెంట్ల ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ క్యాబినెట్లో తీర్మానం చేసిందని చెప్పారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని తెలియజేశారు ఫెడరేషన్ ఆవిర్భావం నుండి సంస్థ బలోపేతానికి చేయూతనిచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులకు వస్త్రాలు స్కూల్ పిల్లలకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు అనంతరం అనాధలకు

అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రెండు రోజుల క్రితం రాష్ట్ర క్యాబినెట్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ తీసుకొన్న నిర్ణయం మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.జగన్ కు జై జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు,ఇతర నేతలు కృష్ణవేణి, భగవాన్, రవిశంకర్ నగేష్ ఆశ్రమ వ్యవస్థాపకులు నూరాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## బనగానపల్లెలో

బనగానపల్లె పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దయ్యా యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు గుండం సర్వేశ్వర రెడ్డిల ఆధ్వర్యంలో జర్నలిస్టు యూనియన్ నాయకులు కేక్ కట్ చేసి 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2007వ సంవత్సరం నవంబర్ 5వ తేదీన ఏపీడబ్ల్యూజేఎఫ్ ను స్థాపించడం జరిగిందన్నారు. అప్పటినుండి జర్నలిస్టుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఆంధ్ర అక్షర రామచంద్రారెడ్డి, సూర్య నరసింహారెడ్డి ,టీవీ9 జవహార్, సీనియర్ జర్నలిస్టులు వెంకటేశ్వర్లు, వెంకట రాముదు, మండల గౌరవ అధ్యక్షులు ఎం. రఘురామిరెడ్డి ,మండల ఉపాధ్యక్షులు సిటీ కేబుల్ రఘు, రామిరెడ్డి నేను సైతం మధు, ప్రధాన కార్యదర్శి సాక్షి చెన్నయ్య ,కార్యదర్శి సూర్య రాజేష్, నాయకులు టెన్ టీవీ శ్రీకాంత్, మహా న్యూస్ గుర్రప్ప, రాజ్ న్యూస్ వేణుగోపాల్ రెడ్డి ,మావాధి బాలయ్య, జనం న్యూస్ దస్తగిరి, విశ్వ జ్యోతి వెంకటరాముదు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు

## ఆళ్ళగడ్డలో

ఆళ్లగడ్డ: పట్టణంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట ఫెడరేషన్ (%ఖ్వాఔజీఖీ%) ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షుడు శ్రీనివాస రావు, రాష్ట్ర సభ్యులు నిజాముద్దీన్, కోశాధికారి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి జర్నలిస్టలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం 3 సెంట్ల ఇళ్ల స్థలాలు కేటాయించడం పట్ల అధ్యక్షుడు శ్రీనివాసరావు సీఎం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు టీవీఎస్ వి ప్రసాద్, ప్యాపిలి ప్రసాద్, శ్రీనివాస్, ఖాసిం వలి, హుస్సేన్ , అరుణ్, నరసింహులు, భాష తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో

ఏలూరు జిల్లా, ఏలూరు నగరం లోని జిల్లా పరిషత్ అతిథి గృహం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కో ఆర్డి నేషన్ కమిటీ నాయకులు కె బాలసౌరి, %ం౨% జబీర్, కె సోమా శేఖర్, మరియు ఏలూరు నియోజకవర్గ కమిటీ నాయకులు సుబ్రమణ్యం, జయరాం, ప్రతాప్ సజ్జి ల ఆధ్వర్యంలో %ాజూషయట% 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల సౌరీ, జబీర్ మాట్లాడుతూ 2007వ సంవత్సరం నవంబర్ 5వ తేదీన ఏపీడబ్ల్యూజేఎఫ్ ను స్థాపించడం జరిగిందన్నారు. అప్పటినుండి జర్నలిస్టుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్ట్ సమస్యలుపై అలుపు ఎరుగని పోరాటాలు %ాజూషయట% ఆధ్వర్యంలో చేయటము జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు మిల్టన్ ప్రతాప్, యర్ర జయ దాసు,దర్శి సత్యనారాయణ, కళ్యాణ్ కృష్ణ ,%దీ% విజయ్ కుమార్,శ్యామల రావు, %ణ% దొరబాబు, హేమంత్, అర్జున్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కర్నూలులో

కర్నూలు నగరంలో %ఖ్వాఔజీఖీ% వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న కర్నూలు నగరంలో నగర మేయర్ %డీ% రామయ్య, ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి టి మద్దిలేటి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి గోరంట్లప్ప, ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర సీనియర్ నాయకులు డి హుస్సేన్, సుబ్రహ్మణ్యం, ఫెడరేషన్ నగర అధ్యక్ష కార్యదర్శులు శివ కుమార్, కె నాగేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు బసప్ప, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో

జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాల కేటాయింపునకు ఆమోదం తెలిపిన కాబినెట్ కు గౌరవనీయులు మనముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపి

హర్షం వ్యక్తం చేసిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, పల్నాడు జిల్లా, నరసరావుపేట ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ స్థాపించి 16 సంవత్సరాలు ఐన సందర్భంగానరసరావుపేట లో స్థానిక లిటిల్‌హార్ట్స్ అనాథ శరణాలయంలో పిల్లలకు భోజనం ఏర్పాటు చేసి ,వారితో కలసిభోజనం చేయటం సంతోషంగా ఉంది. ఫెడరేషన్ ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు జర్నలిస్ట్ సంక్షేమం,సమస్యల పట్ల పోరాడుతూనే ఉంది ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మున్ముందు కూడా జర్నలిస్ట్ సంక్షేమం ,సమస్యలపట్ల చిత్త శుద్ధితో పని చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ టీవీ9 ప్రసాద్, 10 టీవీ అప్పారావు,నెంబర్1 టీవీ షాన్, 99టీవీ జిలాని, 6 టీవీ ఆదం, ఆర్ టీవీ శివ, ఆంధ్రజ్యోతి హరిబాబు పాల్గొన్నారు. ప్రజాశక్తి బుజ్జి, ప్రజాశక్తి కొండలు సహకారం అందించారు. సహకరించిన జర్నలిస్ట్ మిత్రులందరికీ ఫెడరేషన్ తరుపున టీవీ9 ప్రసాద్ ధన్యవాదాలు తెలియపరిచారు.

### కాకినాడలో

కాకినాడ... ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టఏపీడబ్ల్యూజేఎఫ్ఊ 16 వసంతాలు పూర్తిచేసుకుని 17వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జనావళి స్వచ్ఛంద సేవా సంస్థ వృద్ధుల అనాథ ఆశ్రమ నందు ఏపీడబ్ల్యూజేఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్, సెక్రెటరీ లక్ష్మణ్, కోశాధికారి అధికారి ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా 16 వసంతాలు పూర్తిచేసుకుని 17 వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కాకినాడ గాంధీనగర్ నందు ఉన్న జనావళి స్వచ్ఛంద సేవా సంస్థ వృద్ధుల అనాథ ఆశ్రమం నందు వృద్ధులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందని, అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ 16 ఏళ్ళలో జర్నలిస్టుల హక్కుల కోసం, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతర పోరాటం చేయడం జరిగిందని, ఇటు అధికారులతోనూ అటు ప్రజాప్రతినిధులతోనూ మంచి వాతావరణంతో కొనసాగిస్తూ అనేకమంది జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడం జరిగాయన్నారు. జర్నలిస్టుల పట్ల విశేష కృషి చేస్తున్న సంఘం ఏదైనా ఉందంటే అది ఏపీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాకినాడ జిల్లా కోశాధికారి ఎండి అధికార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల నిత్యం పోరాటం చేస్తున్న సంఘం ఏపీడబ్ల్యూజేఎఫ్ అని, ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భవ దినోత్సవం ఒక్క రోజు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి జర్నలిస్టులకు ఇళ్ళ పట్టాలు క్యాబినెట్ ఆమోదం ఎంతో శుభపరిణయంమన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు వీది గోపీనాథ్, గునిపే శోభన్ బాబు, బిందాన సురేష్, దాసరి శ్రీనివాస్, జిల్లా మీడియా సెక్రెటరీ పుర్రె త్రినాధ్, రాష్ట్ర, జిల్లా నాయకులు బొండాడ భాస్కర్, వల్లూరి నానాజీ, సురేంద్ర, ప్రసాద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఒంగోలులో

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) 16వ వార్షికోత్సవ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఒంగోలు హౌసింగ్ బోర్డ్ లోని శక్తి సదన్ లో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళాభ్యుదయ సమితి నాయకురాలు టి అరుణ, రాష్ట్ర కార్యదర్శి వి భక్తవత్సలం, సీనియర్ జర్నలిస్ట్ ఏ సువర్ణ రాజు కోశాధికారి ఎల్ రాజు, జర్నలిస్టులు శ్రీధర్ ,వి కోటయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు

### అనకాపల్లిలో

అవినీతి, అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులు సమాజహితం కోరుతూ సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మాజీమంత్రి దాడి వీరభద్రరావు అన్నారు. ఆదివారం స్థానిక ఉడ్ పేట ప్రభుత్వ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఉచిత మెగా మెడికల్ క్యాంపు ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయ వృత్తిలో బిజీగా ఉంటూ కూడా పర్యావరణం పట్ల దృష్టి సారించడం గొప్ప విషయమని అన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు తనయుడు సతీష్, రాష్ట్ర వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి బొడ్డేడ లక్ష్మీ నరసింహారావు ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి హాజరై జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. కాగా సత్యదేవ్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు లో వైద్య పరీక్షలతో పాటు

ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు భీమరశెట్టి వెంకటేష్, అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బి. కొండలరావు, సీనియర్ పాత్రికేయులు కాంద్రేగుల మోహన్, పైలా రామారావు, కోరిబిల్లి గణేష్ ,బాషా, శేఖర్, పొలిమేర నాగ, నటరాజ్, రామకృష్ణ, సతీష్, మోహన్ రావు, గంగాధర్, సురేష్,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అనకాపల్లి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**తెనాలిలో**

సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకం అని జర్నలిస్టుల సేవలు అభినందనీయమని డిఎస్పీ బి . జనార్ధనరావు అన్నారు . ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 16 వార్షికోత్సవ వేడుకలు తెనాలిలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కుర్రా శ్రీను ఆధ్వర్యంలో అనాధలకు అన్నదానం చేసారు . కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఎస్పీ పాల్గొన్నారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ఫెడరేషన్ పనిచేస్తుందని , 16 వ వార్షికోత్సవం నిర్వహించడం అభినందనీయం అన్నారు . కుర్రా శ్రీను సేవలను ప్రశంసించారు . బుర్రిపాలెం రోడ్డులోని శ్రీ మహాత్మగాంధీ సేవా శాంతి ఆశ్రమంలో వృద్ధులకు జరిగిన అన్నదాన కార్యక్రమంలో తాలూకా ఎస్.ఐ సి. హెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు . ఫెడరేషన్ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు చేస్తున్న ఆశ్రమ నిర్వాహకులు వజ్రాల రామలింగాచారిని నత్కరించారు . రామలింగాచారి ఫెడరేషన్ సభ్యులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం ఫెడరేషన్ కార్యాలయంలో సీనియర్ జర్నలిస్టులు బచ్చు సురేష్ బాబు , ఎస్.ఎస్ . జహీర్ ను ఫెడరేషన్ సభ్యులు సత్కరించారు . గత 16 సంవత్సరాలుగా జర్నలిస్టుల సంక్షేమానికి ఫెడరేషన్ అలుపెరగని పోరాటాలు ని జర్నలిస్టుల నమన్యల వరిష్కరించడంలో ముందుంటుందని ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్ , డివిజన్ కార్యదర్శి డి . కోటేశ్వరరావు , నియోజకవర్గ అధ్యక్షుడు అంబటి శ్యామ్ సాగర్ , కార్యదర్శి పుట్ట పున్నయ్య , వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఎం . సుబ్బారావులు అన్నారు . కార్యక్రమంలో నాయకులు జి . ప్రకాశరావు , అచ్చుత సాంబశివరావు , బి . చంద్రమోహన్ సభ్యులు వి . లక్ష్మణరావు , ఉనం భూషణరావు , మునిపల్లి శ్రీకాంత్ , ఎం . ప్రసాద్ , డి . రవికిరణ్ , అత్తోట సంజయ్ , ఎస్.జె శ్యామ్యూల్ , ఎం . బాస్కర్ , కరేటి సాంబశివరావు , యు . కోటేశ్వరరావు , దాసరి వెంకటేశ్వరరావు . కె . కృష్ణ , బి . ప్రవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

**జంగారెడ్డిగూడెంలో**

నిరంతర శ్రామికులు పాత్రి కేయులని వారిశ్రమకు తగిన గుర్తింపు, ఆదా యాన్ని పొందలేక పోతు న్నారని ప్రముఖ విద్యావేత్త అలుగు ఆనంద శేఖర్ విశ్లేషించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులసమాఖ్య (ఏపిడబ్ల్యూజె ఎఫ్) 16 వ వార్షికోత్సవం ఆదివా రం స్థానిక ప్రియదర్శిని కళాశాలలో మీడియా హౌస్ ఆధ్వర్యంలో జరిగింది. గొల్లమందల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ప్రియదర్శిని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా. అలుగు ఆనంద శేఖర్,సీనియర్ జర్నలిస్ట్ కె ఎస్ శంకర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలుగు మాట్లాడుతూ ఎపి డబ్ల్యూ జె ఎఫ్ ప్రభుత్వ గుర్తింపు పొందిన సంఘం అన్నారు. ఈ సంఘం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న కృషి అభినందనీయం అన్నారు. ఇతర వృత్తుల తో పోలిస్తే జర్నలిజం పవిత్ర మైనది పేర్కొన్నారు.ప్రభుత్వం 5 ఏళ్ళు అనుభవం తో అక్రిటిడేషన్ ఉన్న వారికి ఇంటి స్థలం ఇవ్వాలని నిర్ణయించడం సంతోషం అన్నారు.ఆయి తే మిగతా వర్గాలతో పోలిస్తే పాత్రికేయులకు అన్యా యం జరుగు తుందని ఆవేదనవ్యక్తంచేశారు. రోజంతా తమ వృత్తి కోసం శ్రమించే వారు మీడియా అని కొనియాడారు. పాత్రి కేయుల సంఖ్య పెరిగింద ని పని చేసే వారిని గుర్తించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని

కోరారు. అలాగే పాత్రికేయులు నిబద్ధతతో,సంఘ నిబంధనలు పాటిస్తూ సమిష్టిగా ఉండాలని చూచించారు. సీనియర్ జర్నలిస్ట్ శంకరరావు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలం తో పాటు తెలంగాణా మాదిరిగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని కోరారు.యాభై ఏళ్ళ నిండినా,20 ఏళ్ళు సర్వీసు పూర్తి చేసినా రూ5 వేలు పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసారు. పలువురు పాత్రికేయులు ప్రసంగించారు. డిసెంబర్3 జిల్లా కేంద్రం ఏలూరులో జరిగే జిల్లా మహా సభను జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేశారు. మీడియా హౌస్ కార్యదర్శి పి ఎన్ వి రామారావు, సహాయ కార్యదర్శి నానీ కలపాల శ్రీనివాస్,కె రవికిరణ్, బాసంశెట్టి నాగరాజు, కడిమిరాజేష్, కలపాల చందు, కిషోర్, బండి ప్రసాద్,కదలి గాంధీ, అచ్చుత సూర్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ కార్యక్రమాల అమలుకు కార్యాచరణ




ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ జిల్లాలోని జర్నలిస్టులకు అండగా నిలవడంతో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు కార్యచరణ రూపొందించామని జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్ అన్నారు. కాకినాడ యుటిఎఫ్ హోం లో ఏపీడబ్ల్యూజేఎఫ్ కాకినాడ జిల్లా నూతన కార్యవర్గం సమావేశం అయింది ఈ సమావేశానికి అధ్యక్షత వహించి నవీన్ రాజ్ మాట్లాడుతూ గత పదహారేళ్ళుగా ఏపీడబ్ల్యూజేఎఫ్ పక్షాన అనేకమంది జర్నలిస్టులకు అండగా నిలవడంతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అందించిన ఘనత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మరింత ముందుకు తీసుకెళ్లడంతో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు జర్నలిస్టులకు అందించేందుకు నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రణాళిక రూపొందించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోను వెంటనే సవరించాలని అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం జీవోను వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం దిగి వచ్చేవరకు ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష కార్యాచరణ కూడా దిగుతామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర నాయకురాలు షేక్ మున్ని, జిల్లా కార్యదర్శి ముమ్మిడి లక్ష్మణ్, కోశాధికారి ఎండి అధికార్ మాట్లాడుతూ ఏపీడబ్ల్యుఎఫ్ కు పూర్వము తీసుకొచ్చేందుకు జిల్లా నాయకత్వం సమిష్టిగా కృషి చేయాలని జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జి శోభన్ బాబు, అలమండ ప్రసాద్, వీధి గోపి, బాబి, సురేంద్ర, లోవరాజు, లీగల్ అడ్వైజర్ పృథ్వీరాజ్, జిల్లా కమిటీ సభ్యులు, నియోజకవర్గాల అధ్యక్షులు పాల్గొన్నారు.





**కర్నూలు జిల్లాలో ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఫెడరేషన్ నాయకులు**

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల జిఓ సవరించండి

### ఐఅండ్‌పిఆర్ కమిషనర్‌కు ఎపిడబ్ల్యుజెఎఫ్ నేతల వినతి

జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపు జీవోకు సవరణలు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) ఆధ్వర్యాన గురువారం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ కుమార్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపునకు ప్రభుత్వం మంత్రివర్గంలో తీర్మానించి జిఓ జారీ చేయడం పట్ల ఎపిడబ్ల్యుజెఎఫ్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకట్రావు, రాష్ట్ర నాయకులు గోరంట్లప్ప, విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్ తదితరులు కమిషనర్‌ను ఆయన ఛాంబర్లో కలిసి వినతిపత్రం సమర్పించారు. అయితే ప్రభుత్వం జారీ చేసిన జిఓలో పెట్టిన నిబంధనలు అసలు లక్ష్యానికి భిన్నంగా ఉన్నాయని, అందువల్ల వాటిని సవరించాలని నేతలు కోరారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఈ ప్రక్రియను తర్వగా ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుకు లేదా భార్య/భర్తకు ఇంటి స్థలం ఉన్నా, గతంలో ప్రభుత్వం ఇచ్చిన స్థలం ఉన్నా ప్రస్తుతం ఇవ్వకూడదన్న నిబంధన ఎత్తివేయాలని కోరారు. గతంలో స్థలం పొందిన వారు ఆ పథకం నుండి వైదొలిగితే వారికీ ఇవ్వాలని పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణకు గడవును 15 రోజులకు పరిమితం చేయాలని, వాటి స్క్రూటినీ తదితర అంశాలను వెంటనే పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థలం ఖరీదులో 60-40 రేషియోను సవరించి, నామమాత్రపు ధరకు కేటాయించాలని, ఆ స్థలంలో నిర్మాణం చేపట్టే వారికి తగిన రుణ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వాలు జర్నలిస్టులకు కో ఆపరేటివ్ సొసైటీల ద్వారా ఇంటిస్థలం, గృహ నిర్మాణం కేటాయించినప్పుడు భూమి ధర నామమాత్రంగా ఉండేదని గుర్తుచేశారు. జర్నలిస్ట కాలనీల అభివద్ధికి రోడ్లు, మంచినీరు, డ్రైనేజి, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. 1/70 చట్టం కారణంగా గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న గిరిజనేతర జర్నలిస్టులు స్థానికంగా ఇంటిస్థలం పొందే అవకాశం లేకుండా పోతుందని, వారికి సమీపంలోని మైదాన ప్రాంతంలో కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నగర నాయకులు వి.హెచ్.రాజు, వి.యు.ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు



# మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేనికి ఏపీడబ్ల్యూజేఎఫ్ వినతి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మంత్రివర్గం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డి నేతృత్వంలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించేందుకు తీసుకున్న నిర్ణయం పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్) హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలియజేస్తోందని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించే నియమనిబంధనలకు సంబంధించిన ఉత్తర్వులలో కొన్ని సవరణలు చేయాలని కోరుతూ గురువారం జిల్లా పర్యటనకు వచ్చిన మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు కు ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దులేటి నగర అధ్యక్షులు శివకుమార్ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర,ఉపాధ్యక్షులు రమేష్ లు కలెక్టర్ కార్యాలయంలో ఆయనకు వినతిని అందించారు.




# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కోరుతూ వినతి

కాకినాడ కలెక్టరేట్ తూర్పువాణి... కాకినాడ జిల్లాలో ఉన్న జర్నలిస్టుల పిల్లలందరికీ ప్రైవేటు విద్యా సంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీ. నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ లు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటున్న జర్నలిస్టులు ఎటువంటి వేతనాలు లేకుండా పనిచేస్తున్నారని, వృత్తి పట్ల అంకిత భావంతో పని చేస్తూ ఆర్థిక వరంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పిల్లల ఫీజులు కట్టలేక అనేకమంది జర్నలిస్టులు సతమతమవుతునన్నారని, అటువంటి పేద జర్నలిస్టులను ప్రభుత్వం, అధికారులు ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇస్తున్నారని, వెంటనే కాకినాడ జిల్లాలో కూడా ఫీజు రాయితీ ఇచ్చే విధంగా ప్రైవేట్ విద్య సంస్థలకు ఆదేశాలు జారీచేయాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా సానుకూలంగా స్పందిస్తూ ఈరోజు సాయంత్రానికి సర్కులర్ ఆదేశాలు జారీ చేస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్య పట్ల సహృదయంతో స్పందించిన జిల్లా కలెక్టర్ కు ఏపీడబ్ల్యూజేఎఫ్ తరపున

## సానుకూలంగా స్పందించిన కలెక్టర్

ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు వీధి గోపినాథ్, మీడియా సెక్రటరీ పుర్రె త్రినాధ్, సోషల్ మీడియా సెక్రటరీ దాసరి శ్రీనివాస్, నాయకులు జి.చిరంజీవి కుమార్, సుధీర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



**విశాఖపట్నంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి సదస్సు సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డికి మెమొంటో బహూకరణ**



# మీడియా స్వేచ్ఛను హరిస్తే మూల్యం తప్పదు

## సిఐటియు, ఏపీడబ్ల్యూజేఎఫ్ హెచ్చరిక

న్యూఢిల్లీలో న్యూస్ క్లిక్ (వెబ్ ఛానల్ )యజమాని ప్రభీర్ పురకాయస్త, అడ్మినిస్ట్రేట్ మేనేజర్ అభిజిత్ చక్రవర్తిలను అరెస్టు చేయడాన్ని ప్రజాతంత్ర వాదులు అందరూ ఖండించాలని సీఐటీయూ జిల్లాఅధ్యక్ష, కార్యదర్శులు వి. ఏసురత్నం,ఎ. నాగరాజు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు టి. మద్దులు,ఏపీ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు డి. మౌలాలి, నంద్యాల పట్టణ కార్యదర్శి ఎ. జగన్ మోహన్ లు కోరారు. అక్రమంగా అరెస్టు కాబడిన న్యూస్ క్లిక్ వెబ్ ఛానల్ యాజమాన్యాన్ని తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.కేంద్రం లో మీడియాపై నరేంద్ర మోడీ ప్రభుత్వం జరుపుతున్న దాడులకు నిరసనగా నంద్యాల పట్టణంలోని నూనెపల్లె కోవెలకుంట్ల జంక్షన్ నందు జీవోని దగ్ధం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్షులు డి. లక్ష్మణ్ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, అధ్యక్షులు వి ఏసురత్నం, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, పట్టణ కార్యదర్శి కే మహమ్మద్ గౌస్ ,కోశాధికారి వెంకట లింగం , ఏపీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు మౌలాలి, పట్టణ కార్యదర్శి జగన్ మోహన్ ఉపాధ్యక్షులు జాషువ, సహాయ కార్యదర్శి ఇక్బాల్ నాయకులు శ్రీనివాస్, రాజేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను రైతాంగ సమస్యలను ఎత్తిచూపుతో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ స్వేచ్ఛగా వార్తలు ను ప్రచారం చేస్తున్న న్యూస్ క్లిక్ ఎఫ్ ఛానల్ పై ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆఫీసుల పైన ఐటి దాడులు నిర్వహించి యాజమాన్యాన్ని భయభ్రాంతులకు గురిచేయడం సరైంది కాదన్నారు. బెదిరింపు దూరంలోకి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ ధోరణిని నాయకులు తీవ్రంగా ఖండించారు. వీడియోస్ లేచెను భరించాలని కేంద్రం చూడటం అవివేకమన్నారు.ప్రభిర్ పురకాయస్త, అడ్మినిస్ట్రేట్ మేనేజర్ అభిజిత్ చక్రవర్తి లను మానసికంగా వేధించడం యావత్ భారతదేశం గమనిస్తుందని మీడియా రంగం పైన ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని వారు హితువు పలికారు. కేంద్రానికి అనుకూలంగా లేని పత్రికల పైన యాజమాన్యాల పైన కక్ష సాధింపు ధోరణికి పాల్పడటం మోడీ ప్రభుత్వానికి తగలదన్నారు. ఇలాంటి చర్యలతో పాల్పడితే భవిష్యత్తులో ప్రభుత్వాలు మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కార్యకర్తలు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర

మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మీడియా రంగంపై ఆంక్షలు పెరిగిపోయాయని విమర్శించారు. న్యూస్ క్లిక్ ప్రతినిధులు 16 మంది పాత్రికేయులపై ఉపా చట్టం కింద కేసులు బనాయించారని ఇది తీవ్రమైన అన్యాయం అని అన్నారు. భారతదేశంలో మీడియా స్వేచ్ఛ మరింత దిగజారిందని వారు తెలియజేశారు. 180 దేశాలలో మన భారతదేశం మీడియా స్వేచ్ఛలో 161 స్థానంలో ఉందని అన్నారు. వీరు చేసిన నేరమంతా గత సంవత్సరం జరిగిన రైతు ఉద్యమాన్ని ప్రపంచానికి తెలియజేయడమేనని వారు తెలియజేశారు. న్యూస్ క్లిక్‌కు విదేశాల నుండి ఆర్థికంగా సహాయమందుతుందనే పేరుతో వారిని అరెస్టు చేయడం జరిగిందని తెలియజేశారు. ఎవరి ద్వారా అయితే డబ్బులు అందాయని వారు ఆరోపిస్తున్నారో నెల్లివెల్లి రాయి సింగం అనే అమెరికా వామపక్షవాది నేను న్యూస్ క్లిక్‌కి ఎటువంటి ఆర్థిక సహాయం అందలేదని తెలియజేశారని తెలిపారు. 1975– 77 మధ్యన విధించిన విమర్జెన్సీ కంటే భయంకరమైన పరిస్థితులు ఈరోజు ఉన్నాయని వారు విమర్శించారు. ఎవరైతే ప్రభుత్వంలో ఉన్న లోపాలను విమర్శిస్తారో వారిని అర్బన్ నక్సలైట్లుగా ముద్ర వేసి శిక్ష విధించేటువంటి ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు. స్టాన్ స్వామిని ఆ రకంగానే జైలులో ఉంచి మరణానికి కారణమైందని, వరవరరావు, సాయిబాబు లాంటి వాళ్ళని ఇప్పటికీ హింసిస్తున్నారని వారు తెలియజేశారు. ఒకవైపు ప్రజల పైన భారాలు వేస్తూ భారాలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న వారి పైన కక్ష సాధింపు చర్యలు పూనుకోవడం సరైనది కాదని ఇటువంటి విధానాలు మానుకోవాలని తెలియజేశారు. రాబోవు కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కక్ష సాధింపులకు వ్యతిరేకంగా జరుగు ప్రజా ఉద్యమాలలో ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. గతంలో మీడియా స్వేచ్ఛను హరించిన పార్టీలకు, రాజకీయ నాయకులకు ఎంతోమందికి ప్రజలు బుద్ధి చెప్పారని ఇదేవిధంగా న్యూస్ క్లిక్ పై ఆగడాలను ఆపకపోతే ప్రభుత్వానికి పుట్టగతులు లేకుండా చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# తొందరగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అప్పగింతకు చర్యలు

### మాజీ మంత్రి కురసాల కన్నబాబు వెల్లడి

ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియను వేగవంతంగా అమలు చేసి త్వరితగతిన అప్పగించేందుకు చర్యలు తీసుకుంటామని సీనియర్ జర్నలిస్ట్, మాజీ మంత్రి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా నాయకత్వం బుధవారం కన్నబాబుని కాకినాడలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంపై క్యాబినెట్ సానుకూలంగా నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ సాలువా కప్పి పూలమాలలు వేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులంతా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీ.నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ లు మాట్లాడుతూ ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన జర్నలిస్టులు అందరికీ వీలైనంత తొందరగా స్థలాలు ఇచ్చే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. అక్రిడిటేషన్ ఉన్న వారికే కాకుండా వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ స్థలాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి జగన్ సానుకూల దృక్పథంతో ఉన్నారన్నారు. అందుకే ఇచ్చిన హామీ ప్రకారం రాబోయే ఎన్నికలలోపు ఇళ్ల స్థలాలను ఇచ్చే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయన్నారు. దీనిపై విధి విధానాలను కూడా రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం అందుకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసిందని, జిల్లాల్లో కమిటీలను ఏర్పాటు చేస్తుందని. ఆ కమిటీలలో జిల్లాకు సంబంధించిన జర్నలిస్టులకు ప్రాతినిధ్యం ఉంటుందని, ముగ్గురు జర్నలిస్టులు జర్నలిస్టులకు అనువైన స్థలాన్ని ఎంపిక చేసుకునేందుకు, ఇళ్ళస్థలాల కేటాయింపులో జాప్యం జరగకుండా చూసేందుకు, త్వరితగతిన కేటాయింపు ప్రక్రియ కొనసాగేందుకు వీలుగా ఈ చర్యలు చేపట్టినట్టు ఆయన వివరించారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఫెడరేషన్ కాకినాడ రూరల్ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి శ్రీనివాస్, రెడ్డి నాయుడు బాబు, జిల్లా కమిటీ నాయకులు బిందాన సురేష్, ,జి. శోభన్ బాబు, వల్లూరి నానాజీ, చిరంజీవి,సుధీర్ తదితరులు ఉన్నారు.

# ఇది ఆత్మీయ సమ్మేళనం

వృత్తిని, ప్రవృత్తిని సమన్వయం చేసుకుంటూ సుదీర్ఘ కాలం జర్నలిస్టులుగా, రచనా వ్యాసంగంలోను రాణించిన వారు వై.ఎస్.ఆర్. జీవన సాఫల్య పురస్కారాలు అందుకోవడం ఆనందించదగ్గ పరిణామమని రాష్ట్ర అధికార భాషా కమీషన్ చైర్మన్ శ్రీ పి.విజయ బాబు అన్నారు. వై.ఎస్.ఆర్. జీవన సాఫల్య పురస్కారాలు అందుకున్న ప్రముఖ జర్నలిస్టులు, రచయితలకు స్థానిక సి. ఆర్. మీడియా అకాడమీ కార్యాలయంలో చైర్మన్ శ్రీ కొమ్మినేని శ్రీనివాసరావు అధ్యక్షతన నవంబరు 1న జరిగిన సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దశాబ్దాల క్రిందట నుంచి పాత్రికేయ వృత్తిలో, రచనా వ్యాసాంగంలో లబ్దప్రతిష్ఠులైన వారిని ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన రెడ్డి ప్రభుత్వం గుర్తించి గౌరవించడం గొప్ప సాంప్రదాయంగా ఆయన అభివర్ణించారు. రాష్ట్ర స్థాయి అవార్డుల సభ అనంతరం జర్నలిజం, రచనా వ్యాసాంగంలలో అవార్డులు పొందిన వారిని సి.ఆర్ మీడియా అకాడమీ సత్కరించడం ఆత్మీయ సమ్మేళనంగా భావించాలన్నారు. పాత్రికేయ కుటుంబానికి శ్రీ కొమ్మినేని శ్రీనివాసరావు తమ అకాడమీ వంతుగా చక్కటి ఆత్మీయతను పంచారని అన్నారు. సునిశితంగా, సున్నితంగా వ్యవహరించడం కొమ్మినేని వారి విశిష్టత అని ఆయన కొనియాడారు.

సభకు అధ్యక్షత వహించిన చైర్మన్ శ్రీ కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రతిభకు పట్టం కట్టడం ముఖ్య మంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన రెడ్డి ప్రభుత్వం గొప్పతనమని అన్నారు. అనేక సందర్భాల్లో జర్నలిజం రంగంలో తమతో కలిసి పనిచేసిన మిత్రులందరిని ఈ సందర్భంగా సత్కరించుకోవడం తమ బాధ్యత గా భావించానని, అందుకు అంగీకరించి విచ్చేసిన వై.ఎస్.ఆర్. జీవన సాఫల్య పురస్కార గ్రహీతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 46 ఏళ్ళ తమ జర్నలిస్టు కెరీర్‌లో తమతో కలిసి పనిచేసిన అనేక అంశాలను ఆయన గుర్తు చేసుకున్నారు.

గౌరవ అతిథి గా విచ్చేసిన మేడపాటి వెంకట్ మాట్లాడుతూ, జర్నలిజం రంగంలో నిష్ణాతులైన మిత్రులందరూ ఒకచోట చేరి వారి గత స్మృతులను స్మరించుకోవడం మరపురాని అనుభూతి అన్నారు. ఇందుకు కారణమైన మీడియా అకాడమీ చైర్మన్‌ను ఆయన అభినందించారు.

ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వి.వి.ఆర్. కృష్ణం రాజు మాట్లాడుతూ, చైర్మన్‌గా కొమ్మినేని శ్రీశ్రీనివాసరావు గారు బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆ సంస్థ అనేక ప్రజోపయోగకరమైన కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు.

సీనియర్ పాత్రికేయులు శ్రీ నిమ్మరాజు చలపతిరావు మాట్లాడుతూ, పాత్రికేయులను నిరంతరం గుర్తించి గౌరవించడంలో మండియా అకాడమీ తన వంతు కృషి చేయడం హర్షణీయమన్నారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ. శ్రీ పి. రామకృష్ణ మాట్లాడుతూ, ఆన్ లైన్ క్లాసుల ద్వారా ప్రతి వారం జర్నలిస్టులకు వివిధ అంశాల పై ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా మీడియా అకాడమ' యువ జర్నలిస్టులకు అవగాహన కలిపిస్తోందన్నారు. "పెన్" జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులు శ్రీ బడే ప్రభాకర రావు మాట్లాడుతూ. జర్నలిస్టులకు ప్రయోజనం చేకూర్చే అంశాలను పరిష్కరించడంల చైర్మన్ శ్రీ కొమ్మినేని శ్రీనివాస రావు ప్రత్యేక శ్రద్ధ వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

**వై.ఎస్.ఆర్. జీవన సాఫల్య పురస్కార గ్రహీతల అనుభూతులు:**

ఈ సందర్భంగా వై.ఎస్.ఆర్. జీవన సాఫల్య పురస్కార గ్రహీత లు, ప్రముఖ పాత్రికేయులు, రచయితలు తమ అనుభవాలను, అనుభూతులను గుర్తు చేసుకున్నారు. శ్రీ గోవిందరాజు చక్రధర్ మాట్లాడుతూ, ఈ అవార్డు సమాజానికి తమనుంచి మరింత మంచి రచనలు ఇచ్చేలా ప్రేరణ కల్పించిందన్నారు. శత వసంతాల రచయితగా గుర్తింపు తెచ్చుకోవాలన్న తపన కలిగిందన్నారు. మహమ్మద్. ఖాదిర్ బాబు మాట్లాడుతూ రచనలలో సామాజిక బాధ్యతను మరింతగా మేలుకొలిపేలా ఈ అవార్డు ప్రేరణ కలిగించిందన్నారు. శ్రీ నామిని సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ తమ జర్నలిజం కెరీర్‌లో "పతంజలి" ఎంతో ప్రోత్సహించిన విశిష్టయాన్ని గుర్తుచేసుకున్నారు. శ్రీ తల్లావఝుల శివాజీ మాట్లాడుతూ, పుస్తక పఠనం, జర్నలిస్టు పెద్దల్ని కలవడం తమకు ఏంతో ఆనందం కలిగించే విషయాలన్నారు. హనుమంతరెడ్డి కె.మాట్లాడుతూ జర్నలిజం తాము తమ జీవితావసరంగా భావించానని. దానిపట్ల మక్కువ పెంచుకున్నానని అన్నారు. ఏది నిజమో అదే రాసే కొమ్మినేని శ్రీనివాసరావుకు తాము పెద్ద ప్యాన్‌ను అని" ఆయన అన్నారు. సి.ఆర్. మీడియా అకాడమీ సెక్రెటరీ శ్రీ మామిడిపల్లి బాల గంగాధర తిలక్ వందనసమర్పణ చేశారు. సమావేశంలో సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఓ.ఎస్.డి. శ్రీ ఎస్. శ్రీనివాస జీవన్, అకౌంట్స్ అధికారి శ్రీ ఎం.ఎస్. ఎన్ మూర్తి, డి. పి. ఓ . శ్రీ ఎం. లోవ రాజు పలువురు అవార్డు గ్రహీతల కుటుంబ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



పెద్దాపురం ఎన్‌టివి రిపోర్టర్ షేక్ మున్నికి ప్రమాదవశాత్తు ఇటీవల కాలికి గాయం కావడంతో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, లక్ష్మణ్ జిల్లా కమిటీ సభ్యులు వెళ్ళి పరామర్శించారు.



పెద్దాపురం ప్రైమ్ 9 రిపోర్టర్ చింటు ఉంటున్న ఇల్లు ఆకస్మికంగా కాలి బూడిదవడంతో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యులు పరామర్శించారు. ప్రభుత్వపరంగా సాయం అందేలా జిల్లా అధికారులతో మాట్లాడతామని చెప్పారు.



ఇటీవల ప్రమాదం జరిగి విశ్రాంతి తీసుకుంటున్న కరప మండల ఆంధ్రజ్యోతి విలేకరి సత్తిబాబును పరామర్శించిన ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, లక్ష్మణ్, ఉపాధ్యక్షులు గునిపే శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు

# రోడ్డు ప్రమాదంలో జర్నలిస్టు గడ్డెయ్య మృతి

శ్రీకాకుళం జిల్లా సీతంపేట సమీపంలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో సీనియర్ జర్నలిస్టు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొర్ల గడ్డెయ్య (45) మృతి చెందారు. పులిపుట్టి గ్రామానికి చెందిన ఈయన ఏజెన్సీ ప్రాంతంలో తొలి ఎలక్ట్రానిక్ మీడియా



(జెమినీ టీవీ) కెమెరామెన్‌గా పనిచేస్తూ గడిచిన రెండు దశాబ్దాలుగా పాత్రికేయ వృత్తిలో ఉన్నారు. సీతంపేట సమీపంలో ఓ అనాధ ఆశ్రమాన్ని కూడా దశాబ్ద కాలంగా ఈయన నడిపిస్తున్నారు. వ్యక్తిగత పనిమీద ద్విచక్ర వాహనంపై సీతంపేట వెళ్లి వస్తుండగా ఎదురుగా వస్తున్న వాహనం తప్పించే క్రమంలో అదుపుతప్పి రోడ్డు పక్కన పొదల్లో పడిపోయారు. ద్విచక్ర వాహనం కూడా ఆయనపై పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. కొన్ని గంటల తర్వాత రోడ్డు పక్కన వాహనం పడి ఉండటాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికే ఆయన మరణించినట్లు పోలీసులు గుర్తించారు. గడ్డెయ్యకు భార్య సుజాత, కుమారుడు మధుకారి కుమార్తె నవ్యశ్రీ ఉన్నారు. గిరిజన ప్రాంతంలో ఎలక్ట్రానిక్ మీడియా కెమెరామెన్‌గా తన వద్ద చురుగ్గా పనిచేసే గొర్లగడ్డయ్య జర్నలిస్ట్ సంఘంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో కీలకమైన పాత్ర పోషించే వ్యక్తని బీసీసీ అధ్యక్షుడు డాక్టర్ పేదల పరమేశ్వరరావు పేర్కొన్నారు. గడ్డెయ్య మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. సీనియర్ పాత్రికేయుడు, సంఘ సేవకుడు గొర్లె గడ్డెయ్య మృతి పట్ల జర్నలిస్టు సంఘాల నేతలు తీవ్ర సంతాపం తెలిపారు. గడ్డయ్య మరణం సమాజానికి పాత్రికేయ లోకానికి ఎపిడబ్ల్యుజెఎఫ్ కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్, ఎన్ఎజె కార్యవర్గ సభ్యులు సత్తారు భాస్కరరావు తదితరులు సంతాపం ప్రకటించారు.

## జర్నలిస్టు శ్రీనివాస్ మృతి



విజయవాడలో ఎపి 24/7 విలేకరిగా పనిచేస్తున్న పి.శ్రీనివాసకుమార్ అక్టోబరు 30వ తేదీ రాత్రి ఆకస్మిక గుండెపోటుతో మరణించారు. ఆయన విజయవాడ కృష్ణలంకలో నివాసముంటున్నారు. విధినిర్వహణలో అందరితో కలసిపోయే శ్రీనివాస్ మరణం తోటి జర్నలిస్టులందరినీ ఎంతగానో బాధించింది. ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఎన్‌టిఆర్ జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కలిమిశ్రీ, ఎం.బి.నాథన్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కార్యదర్శి వి.యు. ఫణికుమార్‌లు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## జర్నలిస్ట్ కుభాకర్ మృతి

సీనియర్ జర్నలిస్ట్ ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, పూర్వ జిల్లా ఉపాధ్యక్షుడు కూటికుప్పల కుభాకర్ మరణించారు. అనారోగ్యంతో బాధపడుతూ గత కొద్దిరోజులుగా జెమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన చనిపోయారు.



ఈయన రెండు దశాబ్దాలుగా వివిధ పత్రికల్లో రిపోర్టర్ గా పనిచేశారు. కొన్నేళ్లుగా సొంతంగా అక్షరసత్యం మాసపత్రిక నడిపిస్తున్నారు. ఆయన సాంఘిక నాటకాల్లోనూ పలు పాత్రలు పోషించి ప్రేక్షకులను మెప్పించారు. కుభాకర్ మృతి ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం కూటికుప్పలపేట గ్రామానికి చెందిన పట్ల ఏపీడబ్ల్యు జెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి జి లక్ష్మణరావులు తీవ్ర సంతాపం తెలిపారు.




# డిసెంబర్ 3 న ఏలూరు జిల్లా మహాసభ

ఏపి వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య (ఏపి డబ్ల్యూ జె ఎఫ్) ఏలూరు జిల్లా మహా సభ డిసెంబర్ 3 వ తేదీన నిర్వహించాలని నవంబరు 3న ఏలూరులో జరిగిన ఏపీ డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో నిర్ణయించారు. స్థానిక ఇన్‌డోర్ స్టేడియం వద్ద గల లేడీస్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశానికి కాకినాడ జిల్లా ఫెడరేషన్ అధ్యక్షుడు, జిల్లా పరిశీలకుడు వాతాడ నవీన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాసభకు 500 మంది సభ్యులు వస్తారని అందుకు తగిన రీతిలో ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. జిల్లా లోని ఎంపీ, ఎంఎల్‌సిలు అందరూ శాసన సభ్యులు, ఉమ్మడి జిల్లా మంత్రులు,జిల్లా పరిషత్ ,డిసిసిబి,డీసీఎంఎస్ చైర్మన్ ఇతర పెద్దలు ప్రముఖులను ఆహ్వానించాలని తీర్మానం చేశారు. మహాసభ నిర్వహణకు కమిటీలు వేయాలని నిర్ణయించారు.

## విస్తృత స్థాయి సమావేశంలో తీర్మానం

జిల్లాలో జర్నలిస్టుల సమస్యలు చర్చించాలి ఈ సందర్భంగా ప్రధానకార్యదర్శి జి. ఆంజనేయులు మాట్లాడుతూ జర్నలిస్టులు తమను తాము కాపాడుకుంటూ జర్నలిజాన్ని రక్షిస్తున్నారని పేర్కొన్నారు. సున్నితమైన మీడియాలో అందరూ రాణించలేరని విశ్లేషణ చేశారు. ఒకప్పుడు విలేకరులకు యాజమాన్యం జీతాలు ఇచ్చేదని ఇపుడు పరిస్థితి తిరగబడ్డట్టుగా కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయుల సమస్యలు పరిష్కారం కోసం వ్యవస్థ లోని మిగతా విభాగాలు కూడా కలిసి రావాలని అన్నారు. మీడియా సంస్థల్లో పనిచేసే అన్ని విభాగాలతో కూడిన ప్లాంట్ లెవల్ యూనియన్లు ఉన్నకాలంలో సంస్థలో పనిచేసేవారి పని పరిస్థితులతో సహా అన్ని సదుపాయాలు పొందేందుకు ఈ ప్లాంట్ లెవల్ యూనియన్లు పనిచేసేవని ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయిందన్నారు. గతంలో ఆ వాతావరణం ఉండేదని గుర్తు చేశారు.ఇపుడైన మీడియాలోని అన్ని విభాగాలు సమిష్టిగా ఉంటే మేలని చూచించారు. జర్నలిస్టుల నాన్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం సమిష్టి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. తిరిగి అటువంటి పరిస్థితి నెలకొల్పేందుకు కృషి చేయాలన్నారు. ప్రచురణ కేంద్రాల్లో దాదాపుగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఉన్నందున ఎక్కడికక్కడ ప్లాంట్ లెవల్ యూనియన్ల ఏర్పాటుకు కృషి జరగాల్సిన అవసరమున్నదని అన్నారు. ఆ దిశగా కృషి చేసేందుకు మన జిల్లా మహాసభలు తోడ్పడాలన్నారు. జిల్లా మహా సభను నియోజకవర్గ స్థాయి కమిటీలతో కలిసి విజయ వంతంగా నిర్వహించాలని కోరారు.సమావేశాన్ని అడహాక్ కమిటీ సభ్యుడు కె ఎస్ శంకర రావు నిర్వహించారు. పలువురు తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కె బాలశౌరి,ఎస్ డి జాబీర్,కె సోమ శేఖర్, గోపాల కృష్ణ,బి.విజయ కుమారి,శ్రీనివాస్ ,ఏలూరు కార్యదర్శి బాల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై హింసా వ్యతిరేక, నేరాల నియంత్రణ

ప్రజాస్వామ్యానికున్న మూల స్తంభాల్లో జర్నలిస్టులు ఒకరు. సమాజంలో అత్యంత ముఖ్యమైన వృత్తుల్లో పాత్రికేయ వృత్తి ఒకటి. ప్రభుత్వాలకు, ప్రజలకు అనుసంధానకర్తలుగా జర్నలిస్టులు పనిచేస్తారు. పాలక వర్గాలు చేసే తప్పులను ఎత్తిచూపి సరిదిద్దే ప్రయత్నం చేస్తారు. కొంత మంది జర్నలిస్టులు మాత్రమే ఎంతో శ్రమించి, విలువైన సమాచారాన్ని సేకరిస్తారు. పరిశోధన చేస్తారు. ఇలాంటి వారు ఎటువంటి ఒత్తిడులకు లొంగరు. ఇలాంటి వారిపైనే దాడులు జరుగుతాయి. కేసులు నమోదవుతాయి. 2013 నవంబర్ 2న మాలీలో జరిగిన దాడిలో ఇద్దరు ఫ్రెంచ్ జర్నలిస్టులు మృతి చెందారు. ఈ సంఘటనను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏటా నవంబర్ 2న ఐక్యరాజ్య సమితి పాత్రికేయులపై హింసా వ్యతిరేక, నేరాల నియంత్రణ దినోత్సవం జరపాలని తీర్మానం చేసింది. పాలక, ప్రతిపక్షాలు చేసే తప్పులను ప్రజలకు తెలిసేలా మన బాధ్యతలను మనం నెరవేర్చి పాత్రికేయ వృత్తికి మరింత వన్నె తెద్దాం. జర్నలిజం విలువలను కాపాడాలి. ఐక్యరాజ్య సమితి జర్నలిస్టు వృత్తిని గుర్తించి ఇచ్చిన స్థానాన్ని నిలబెట్టుకోవడం మన కర్తవ్యం.





# పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి

జర్నలిస్టుల అపరిష్కృతంగా ఉన్న పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ పనిచేస్తుందని నవంబరు 3న చోడవరంలో జరిగిన సమావేశంలో నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఇంటిస్థలం కేటాయిస్తూ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రివర్గం నిర్ణయం వల్ల అనేక కుటుంబాలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. అయితే అక్రిడేషన్ లేని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించాలని కార్యదర్శి జి.శ్రీనుబాబు ఆకాంక్షించారు. అలాగే జర్నలిస్టుల ఇతర సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ నెల 5న ఫెడరేషన్ 17వ ఆవిర్భావ దినోత్సవం, 10న ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీను బాబు చెప్పారు. అర్బన్ అధ్యక్షులు పి నారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తమ యూనియన్ మరింత బలోపేతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సంఖ్యాపరంగా అత్యధిక జర్నలిస్టులను కలిగి ఉన్న సంఘమన్నారు. చోడవరం మాజీ శాసనసభ్యులు కె ఎస్ ఎన్ రాజు. భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈర్లే శ్రీరామమూర్తి, జనసేన చోడవరం ఇన్‌చార్జ్. పి వి ఎస్ ఎన్ రాజు, రమణాజి, తెలుగుదేశం పార్టీ నాయకులు గూడూరు మల్లు నాయుడు, ఆడారి కిషోర్ కుమార్, ఎంపీడీవో శ్యాంసుందర్. సీఐ శ్రీనివాసరావు. చోడవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాండ్రేగుల డేవిడ్. కార్యదర్శి గొర్ల కృష్ణవేణి మాట్లాడి జర్నలిస్టులకు సహకారం అందిస్తామన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఈశ్వర్ రావు, ఎపిబిజెఎ జిల్లా అధ్యక్షులు ఇ.ఈశ్వర్ రావు, కార్యదర్శి నాయుడు, రమేష్, బాషాతో పాటు పలువురు పాల్గొన్నారు. చోడవరం ఫెడరేషన్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా వంటాకు జగదీష్ బాబు, ఉపాధ్యక్షులుగా ద్వారపు రెడ్డి శ్రీనివాస్ రావు, కార్యదర్శిగా జూరెడ్డి కళ్యాణ్, కోశాధికారిగా వరదా శ్రీనివాసరావు ఇతర కార్య వర్గ సభ్యులను ప్రకటించారు.





# సీనియర్ జర్నలిస్ట్ రవూఫ్ ఆకస్మిక మృతి

పెనుగొండలో సీనియర్ జర్నలిస్టుగా ఉన్న రవూఫ్ ఆకస్మికంగా మరణించారు. ఆయన మృతి జిల్లాలోని జర్నలిస్టులకు తీరని లోటు. ఆయన1986 ముందు నుంచి పుట్టపర్తి తాలూకా బుక్కపట్నం ప్రాంతాల్లో పలు పత్రికల్లో పని చేశారు. పుట్టపర్తిలో పనిచేసే అనేక మంది సహచరులకు వివిధ వార్తాంశాల్లో సూచనలు, సలహాలు ఇచ్చేవారు. తోటి జర్నలిస్టులను ప్రోత్సహించి, పరిశోధనాత్మక కథనాలకు స్పందిస్తూ అభినందించేవారు. ఆయన నిబద్ధతతో, ధైర్యంగా పరిశోధనాత్మక కథనాలు, అనేక అభివృద్ధి వార్తలు, రాజకీయ, సామాజిక కోణంలో పలు సమస్యలను ప్రతిబింబించారు. సంచలన వార్తలు రాశారు. జర్నలిజం రంగంలో అనేక సవాళ్లను ఎదుర్కొంటూ జీవన పయనం సాగించారు. పెనుగొండలో స్థిరపడి పెనుగొండ జిల్లా కేంద్రంగా చేయాలన్న తపనతో జిల్లా సాధన సమితిని ఏర్పాటు చేసి ఉద్యమించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చాలా కృషి చేశారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ల జారీ విషయమై ఆయన తీవ్రంగా కృషిచేసి జిల్లా యంత్రాంగాన్ని ఒప్పించి ఇప్పించారు. ఆయన మృతి జర్నలిజం రంగానికి తీరని లోటని ఎపిడబ్ల్యుజెఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షఫీ, ఆర్.రామాంజనేయులు సంతాపం వ్యక్తం చేశారు.



# పొన్నూరు 6టివి రిపోర్టర్ శ్రీధర్ మృతి

గుంటూరు జిల్లా పొన్నూరు 6టివి రిపోర్టర్‌గా పనిచేస్తున్న జంగం శ్రీధర్ నేడు మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతుండడంతో గత రెండు రోజుల గుంటూరు జిల్లా పొన్నూరు ఆసుపత్రిలో చేర్చారు. ఆయన పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మరణించారు, ఈ నేపథ్యంలో ఆయన మృతి పట్ల 6టివి చైర్మన్ యేలేటి సురేష్ రెడ్డి, సిఈవో శ్రీనివాస్ రెడ్డి, ఇన్ పుట్ ఎడిటర్ సిద్ధంరాజేష్, గుంటూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పవన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసి అంత్యక్రియల నిమిత్తం 20,000 వేల రూపాయలు అందజేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు, రాబోయే రోజుల్లో శ్రీధర్ కుటుంబానికి తాము అండగా ఉంటూ,అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.. ఆయన మృతదేహాన్ని సందర్శించిన వారిలో 6టివి గుంటూరు జిల్లా రిపోర్టర్లు నాగరాజు, అధామ్, సలీమ్, పొన్నూరు రిపోర్టర్స్ సురేంద్రనాథ్, షరీఫ్, తోట రాంబాబు, షాన్, జిలాని, సుభాని, బషీర్, పాల్, కాజా ,సాయి పలువురు హాజరై నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) గుంటూరు జిల్లా కన్వీనర్ రత్నాకర్ శ్రీధర్‌కు నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సీనియర్ జర్నలిస్ట్ దాసరి చంద్రశేఖర్ ఆకస్మిక మృతి



సీనియర్ జర్నలిస్ట్, నటులు, ప్రయోక్త, రచయిత దాసరి చంద్రశేఖర్ నవంబరు13న హైదరాబాద్ లో కన్నుమూశారు. ఆయన కుమారుడు డాక్టర్ వరుణ్ ద్వారా ఈ దుర్వార్త తెలిసింది. అంతకు ముందురోజు ఆయన పుట్టినరోజు జరిగింది. ఆ వేడుకలో ఆయన ఉత్సాహంగా గడిపారు. సీనియర్ జర్నలిస్టు దాసరి చంద్రశేఖర్ మృతి బాధాకరమని ఫెడరేషన్ ఎన్‌టిఆర్ జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కలిమిశ్రీ, ఎం.బి.నాథన్‌లు విచారం వ్యక్తం చేశారు. ఆయన పనిచేశారని, ఎందరో యువ జర్నలిస్టులను ప్రోత్సహించారని అన్నారు. మరెందరో యువ జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని చంద్రశేఖర్‌కు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఫెడరేషన్ 17వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో....



విజయవాడలో




విశాఖపట్నంలో




అనకాపల్లిలో



కర్నూలులో



విశాఖపట్నంలో

అన్నదాన

కార్యక్రమం



# వైఎస్సార్ చేయూత

మారుతున్న అక్కచెల్లెమ్మల భవిత...

**45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద అక్కచెల్లెమ్మలకు ప్రతి ఏటా రూ.18,750 చొప్పున, అదే అక్కచెల్లెమ్మలకు నాలుగేళ్లలో రూ. 75,000 ఆర్థిక తోడ్పాటు అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..**

ఆసక్తి కనబరిచిన అక్కచెల్లెమ్మలకు సాంకేతిక, బ్యాంకింగ్, మార్కెటింగ్ సహకారాలు అందించి, జీవనోపాధి మార్గాలు చూపించి, వ్యాపార అవకాశాలు పెంచేందుకు AMUL, ITC, HUL, P&G, RELIANCE లాంటి ప్రఖ్యాత, దిగ్గజ కంపెనీలతో పాటు బ్యాంకులతో కూడా టై అప్ చేయించి, రిస్క్ లేకుండా వాళ్లు వ్యాపారాలు చేసుకునే విధంగా సహకారం అందిస్తున్న జగనన్న ప్రభుత్వం...



**లబ్ధిదారుల సంఖ్య**
**26,39,703**

**నేటి వరకు అందించిన లబ్ధి**
**రూ. 14,129.12 కోట్లు..**



జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం